# కనిగిరి అభివృద్ధికి అహర్నిశలు కృషి - శాసనసభ్యులు డా. ఉగ్ర

- కనిగిరి మండలం బల్లిపల్లి వద్ద ట్రిపుల్ ఐటీ కాలేజ్ నిర్మాణానికి సంబంధించిన భూముల పరిశీలన



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జులై 15**

కనిగిరి నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర సింహారెడ్డి అన్నారు. కనిగిరి ప్రాంతంలోనే ట్రిపుల్ ఐటీ ఏర్పాటుకు మంత్రి నారా లోకేష్ ప్రజలకు ఇచ్చిన హామీకి కొనసాగింపుగా మంగళవారం శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధికారులతో కలిసి కనిగిరి మండలం బల్లిపల్లి పరిధిలోని భూ ప్రాంతాలను పరిశీలించారు. ఈసందర్భంగా భూముల స్థితి, రహదారి, ఇతర మౌలిక సదుపాయాల అంశాల గురుంచి వివరించారు. శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరి ప్రాంతంలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు అయితే యువతకు ఉన్నత విద్య, ఉద్యోగావకాశాల్లో మార్పులు తీసుకువస్తుంది. అంతేకాకుండా ఉపాధి అవకాశాలు కూడా మెరుగు పడతాయనీ అన్నారు. సాంకేతిక విద్య అందుబాటులోకి రావడానికి ఇది చారిత్రాత్మక అవకాశం అని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్, ఇతర శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పెన్ పవర్ ప్రకాశం

## భూములను వదిలి వెళ్ళడం అంటే

# మా ప్రాణాలను వదిలివేయడమే..?

జగన్ కు తెగేసి చెప్పిన కరేడు గ్రామ రైతులు

కూటమి ప్రభుత్వం ఎంత నిర్బంధం ప్రయోగించిన ఒక్క సెంటు భూమి కూడా వదులుకోము

జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ధైర్యంతోనే మా పోరాటాన్ని ఉధృతం చేసి భూములను నిలబెట్టుకుంటాం





**కందుకూరు పెన్ పవర్, జూలై 15:**

సస్యశ్యామల సాగు భూములు, రైతు కూలీలకు వ్యవసాయ పనులు, మత్స్యకార కుటుంబాలకు మత్స్యసంపద స్థిరమైన జీవనోపాధితో కలకలలాడుతూ పాడిపంటలతో నిత్యం తులతూగే కరేడు ప్రాంత భూములను వదులుకొని పోవడం అంటే మా ప్రాణాలను వదిలివేయటమేనని కరేడు ప్రాంత రైతులు మంగళవారం తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చి ఆవేదన వెల్లబుచ్చారు. సమంజసమైన కరేడు ప్రాంత రైతులకు పూర్తి సంఘీభావాన్ని ప్రకటించి రైతులు పక్షాన నిలబడాలని జగన్మోహన్ రెడ్డిని వినతి పత్రము ద్వారా కోరారు. రెండుకారుల పంటతో కరేడు చుట్టుపక్కల ప్రాంతాల భూముల్లో వేరుశనగ అన్ని రకాల కూరగాయలు జామాయిలునారు, సవకనారు, మామిడి, కొబ్బరి,జామ తోటలు, సముద్రం మీద ఆధారపడి బతికే మత్స్యకార కుటుంబాలు, వ్యవసాయ కూలీ పనుల మీద ఆధారపడి బతికే వేలాదిమంది శ్రమజీవులు కరువు అంటూ ఎరగకుండా బతుకుతున్న పచ్చని జీవితాల్లో పారిశ్రామిక విధానం పేరు తో మా జీవితాల్లో మంటలు రేపుతున్నారని మాకు ఆ అభివృద్ధి వద్దు ఆ పారిశ్రామిక ఫ్యాక్టరీలు వద్దని మా భూములే మాకు ముద్దని కరేడు రైతులు చెప్పారు. సావధానంగా రైతులు బాధను విన్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మన రైతులకు సంపూర్ణ మద్దతు తెలియ జేస్తున్నాను. మీ భూములు పై మీకే పూర్తి హక్కు ఉంటుందని ప్రజాభిప్రాయానికి, రైతుల అభిప్రాయానికి భిన్నంగా భూములు సేకరించడం సరైనది కాదని అన్నారు. ఇండో సోల్ ప్రాజెక్టుకు నా ప్రభుత్వం చేవూరు ప్రాంతంలో భూములు కేటాయించిందని పని కూడా మొదలుపెట్టారు దానిని కాదని కరేడు ప్రాంతంలో భూములు ఇవ్వడం కూటమి ప్రభుత్వం దురుద్దేశం బయటపెడుతుందని అన్నారు. బిపిసిఎల్ ప్రాజెక్టుకు భూములు కావాల్సి ఉంటే ప్రభుత్వ భూములను కేటాయించాలని సూచించారు.ప్రకాశం, నెల్లూరు జిల్లాల ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మీకు పూర్తిగా అండగా ఉంటారని భూములు పోతాయని ఆవేదన చెందుతున్న రైతులకు మనోధైర్యం చెప్పారు. అవసరమైతే గ్రామాన్ని సందర్శించి మన రైతులందరికి అండగా ఉంటానని భరోసా ఇచ్చి రైతులు ఐక్యంగా ఉండాలని తెలిపారు. మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్, ఎమ్మెల్సీ తుమాటి మాధవరావు మాట్లాడుతూ కరేడు గ్రామపంచాయతీలో ఒక్క ఎకరా భూమి తీసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒప్పుకోదని పచ్చని పొలాలను చంద్రబాబు నాయుడు బలవంతంగా లాక్కుంటున్నాడని దీనిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తూ కరేడు ఉద్యమాన్ని బలపరుస్తున్నామని అన్నారు. వైయస్ జగన్ ను కలిసిన వారిలో కరేడు గ్రామ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు సీతారెడ్డి, రైతు నాయకులు మిరియం శ్రీనివాసులు, రైతు ప్రతినిధులు దగ్గుమాటి సుబ్బరామిరెడ్డి, కొక్కిలగడ్డ కృష్ణారావు,తెడ్డు శ్రీనివాసుల రెడ్డి,సవరం పెద్ద వెంకట్రావు,పీతా రమణయ్య,నల్లప రెడ్డి సుధాకర్ రెడ్డి, కేశవరపు జాలి రెడ్డి,పోకూరి వినయ్, పీతా రామకృష్ణ,బొమ్మిరెడ్డి శరభా రెడ్డి,వీరేపల్లి పదారెడ్డి, జడ్పిటిసి ప్రతినిధి శ్రీనివాసమూర్తి, డోలా సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పూల సుబ్బయ్య కాలనీలో

# దాహం... దాహం

త్రాగునీటి కోసం ఖాళీ బిందెలతో మహిళల ధర్నా


త్రాగునీరు అందించాలని మహిళల డిమాండ్

**మార్కాపురం ఆర్ సి ఇన్చార్జి**
**పెన్ పవర్ జూలై 15**

మార్కాపురం పట్టణంలోని పూల సుబ్బయ్య కాలనీ లో త్రాగునీళ్ళు లేక దాహంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. బిందెడు నీటి కోసం ఆమడ దూరం పరుగులు తీస్తున్నారు. నీటి కోసం పూల సుబ్బయ్య కాలనీలోని ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు. తాగేందుకు దోసెడు నీళ్ల లేక కొన్ని రోజుల నుంచి ప్రజలు కన్నీరు పెడుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిందెడు నీటి కోసం కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్న ఒకపక్క అధికారులు మరోపక్క పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. మంగళవారం కాలనీవాసులు ఖాళీ బిందెలతో రోడ్డుపై చేరి నిరసన కార్యక్రమం చేపట్టారు. బట్టలు ఉతుక్కోవడానికి స్నానం చేయడానికి నీరు లేక ఓపక్క అవస్థలు పడుతుంటే మరోపక్క దాహం తీర్చుకోవడానికి బిందెడు నీళ్లు కూడా అందడం లేదని మహిళలు, వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు విన్నవించుకున్న చీమ కొట్టినట్లు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఏ కష్టాలు వచ్చినా ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే తమ దృష్టికి తెస్తే పరిష్కారం చేస్తామని తప్పుడు సలహాలు ఇవ్వడం తప్ప చేసింది ఏమి లేదన్నారు. కొంతకాలం నుండి మంచినీటి కష్టాలతో కన్నీరు కారుస్తున్న దయ తలిచే వారు లేరంటూ చెప్పలేనంత ఆవేదంతో విచారణ వ్యక్తం చేశారు. సకాలంలో అధికారులు స్పందించి పూల సుబ్బయ్య కాలనీలో నెలకొన్న నీటి ఎద్దడి సమస్యను తక్షణమే పరిష్కారం చేయాలంటూ కాలనీ మహిళలు రోడ్డుపై కొచ్చి కాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఇలాంటి కష్టాల కడలిలో అధికారులు, పాలకులు స్పందించకపోవడం సిగ్గు చేటుగా ఉందని అన్ని వర్గాల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే తాగునీటి ఎద్దడిని పరిష్కారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. త్రాగునీరు అందించాలని పూల సుబ్బయ్య

# గిరిజన ప్రాంతాలలో మౌలిక సదుపాయాల పై దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 15**

గిరిజన ఆవాస ప్రాంతాలలో మౌలిక సదుపాయాలను త్వరగా కల్పించడంపై మరింత దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. పీ.ఎం - జన్ మన్, డీ.ఏ - జె.జి.యు.ఏ. పథకాలలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలలో పురోగతిపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో మంగళవారం ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. గిరిజన ఆవాసాలలో, ప్రత్యేకించి ఐటీడీఏ పరిధిలో ఉన్న జిల్లాలోని పశ్చిమ ప్రాంత ప్రజలకు మౌలిక సదుపాయాలను ఘననీయంగా మెరుగుపరచాల్సి ఉందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు గిరిజనులకు సమర్ధంగా అందేలా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. గృహ నిర్మాణాలలో ప్రతివారం స్పష్టమైన పురోగతి ఉండాలని ఆమె చెప్పారు. గ్రామాల వారీగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడంతోపాటు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. బిల్లులను ప్రభుత్వం త్వరగా చెల్లిస్తున్నందున లబ్ధిదారులందరూ వెంటనే ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గిరిజన ఆవాస గ్రామాలకు రోడ్లు, విద్యుత్ సౌకర్యం, తాగునీరు, అంగన్వాడి కేంద్రాల ఏర్పాటు, వంట గ్యాస్ కనెక్షన్లు, టెలిఫోన్ టవర్ల నిర్మాణం, మొబైల్ మెడికల్ యూనిట్ల సేవలు అందేలా శాఖల వారీగానూ, సమన్వయంతోనూ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. సాంకేతిక సమస్యలు ఏమైనా తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. బాల శంకర్రావు, డిప్యూటీ డీఈవో చంద్రమౌళీశ్వరరావు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి రవితేజ, డీఎంహెచ్వో వెంకటేశ్వర్లు, డీఎస్ఓ పద్మశ్రీ, ఐసిడిఎస్ పిడి సువర్ణ, మత్స్యశాఖ జే.డీ. శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ జె.డి. రవికుమార్, వ్యవసాయ శాఖ జె.డి. శ్రీనివాసరావు, ఏపీ సిపిడిసిఎల్ ఎస్.ఈ. కట్టా వెంకటేశ్వర్లు, రోడ్లు భవనాలు, టెలికాం శాఖ అధికారులు పాల్గొన్నారు.



# సుపరిపాలన లక్ష్యం

- ఎమ్మెల్యే దామచర్ల







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 15**

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఒంగోలు నగరంలోని 33, 37 డివిజన్లలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంగోలు నియోజక అభివృద్ధితోపాటు, సమస్యలను పరిష్కరించడం, ప్రజల కష్ట సుఖాలను తెలుసుకుంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన చెప్పారు. తన పర్యటనలో ఇంటిని నివేశన స్థలాలు, పెన్షన్ల సమస్యలే ప్రధానంగా ప్రజలు చెబుతున్నారని, వాటిని త్వరలో పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. అదే విధంగా కుటుంబంలో ఎవరికైనా స్వయం ఉపాధి ద్వారా కానీ, నిరుద్యోగులుగా ఉన్న యువతకు ఉద్యోగ అవకాశాలు కానీ కల్పించే విధంగా కూడా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండవ మురళీకృష్ణ, తెలుగుదేశం పార్టీ 33, 37 డివిజన్ల అధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ తోనే భారతదేశ అభివృద్ధి అన్ని విధాల సాధ్యం



**పొదిలి, పెన్ పవర్, జూలై 15**

ప్రధాని నరేంద్ర మోడీ తోనే భారతదేశ అభివృద్ధి అన్ని విధాల సాధ్యపడుతుంద ని బిజెపి రాష్ట్ర నాయకులు ముప్వల పార్థసారథి అన్నారు ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం నాడు బిజెపి నాయకులు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలో ని 218 బూత్ పరిధిలో గల ఇంటింటికి తిరిగి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలను వివరిస్తూ, వాటికి సంబంధించిన కరపత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి కన్వీన ర్ దోర్నా ల రమణారెడ్డి, మండల కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాష, పట్టణ అధ్యక్షులు యుద్ధం మహేష్ తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల అభ్యున్నతే తెలుగుదేశం లక్ష్యం

*తొలి అడుగు బ్రోచర్లతో టీడీపీ నేతలు*



**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 15**

పేద ప్రజల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని తేదేపా పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి కార్యక్రమాన్ని చుండి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏదాడి కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమం గురించి వివరించారు. రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు రేపటి తరం భవిష్యత్తునీ దృష్టిలో పెట్టుకొని నూతన పరిశ్రమలు తీసు కొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు చెరువుపల్లి హనుమంతురావు, చెరువుపల్లి అశోక్, బొమ్మినేని రమేష్, చొప్పర బ్రహ్మయ్య, ఇరుపని అనిల్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**పొదిలి పోలీసు అధికారులు వెంకటేశ్వర్లు, వేమన**





**పొదిలి, పెన్ పవర్, జూలై 15**

మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ వివేమనలు హెచ్చరించారు మైనర్లు వాహనాలు నడపకుండా తల్లితండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని వారు హెచ్చరించారు అవగాహన లేకుండా వాహనాల మీద ప్రయాణించడం ఎంతో ప్రమాదకరమని వారు చెప్పారు అలాగే లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే, అటువంటి వారిపై కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు అలాగే మైనర్లు వాహనాలు నడుపుతుంటే, వారి వాహనాలతో పాటు స్టేషన్కు తరలించడం జరుగుతుందని, అంతేగాక వాహనాలు నడిపే మైనర్ల తల్లిదండ్రులను కూడా శిక్షించాల్సి ఉంటుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ వేమన లు హెచ్చరించారు అలాగే రోడ్డు నియమ నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపేవారు, ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్న వారిపై చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ వేమన లు హెచ్చరించారు.

# సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయటమే కూటమి లక్ష్యం





**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూలై 15**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, ఆ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తున్నారని మార్కాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు ఇబ్రహీం ఖాన్ అన్నారు. మంగళవారం పట్టణం లోని 16వ వార్డు భగత్ సింగ్ కాలనీ లో వార్డు అధ్యక్షులు హరిబాబు యాదవ్ ఆధ్వర్యంలో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజలకు చేదోడు వాదోడుగా నిలిచారన్నారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 143 అన్నా క్యాంటీన్లను ప్రారంభించి ఐదు రూపాయలకే ప్రతి పేదవానికి పట్టెడన్నం పెడుతున్నారని అన్నారు. ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుకుంటుంటే వారందరికీ 13 వేల రూపాయల ఆర్థిక సహాయం తల్లికి వందనం పథకం ద్వారా జరిగిందన్నారు. ఆగస్టు 15 తేదీన ఎంతో లాంచనంగా ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారని తెలిపారు. ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు తాళ్లపల్లి వెంకట సత్యనారాయణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, 15వ వార్డు అధ్యక్షులు రామాంజనేయులు, నందనం కిషోర్, మార్కాపురం తెలుగుదేశం పార్టీ 16వ వార్డు కో కన్వీనర్ పంట సుబ్బారావు, కొమెర ఏడుకొండలు,ఆచారి శ్రీను, గోమసాని చిన్న వెంకటేశ్వర్లు,బూత్ కన్వీనర్ పంటావెంకట సుబ్బయ్య,తదితర తెలుగుదేశం పార్టీ కమిటి నాయకులు, కార్యకర్తలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమ లక్ష్యంగా పనిచేయాలి

## - సహకార సంఘాలకు త్రిసభ్య కమిటీల నియామకం

## - చైర్మన్ డైరెక్టర్లకు ఎమ్మెల్యే ఏలూరి శుభాకాంక్షలు



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 15**

రైతు సంక్షేమ లక్ష్యంగా సహకార సంఘాల సభ్య కమిటీలు పనిచేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. పర్చూరు నియోజకవర్గంలో పలు సహకార సంఘాలకు చైర్మన్ తో పాటు మరో ఇద్దరు డైరెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తరలు జారీ చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతం కోసం నూతన త్రిసభ్య కమిటీలు పని చేయాలన్నారు. రైతులకు సేవలను విస్తృతం చేయాలని రైతాంగానికి అనునిత్యం అందు బాటులో ఉంటూ సేవలందించాలన్నారు. నూతనంగా నియామకమైన చైర్మన్ డైరెక్టర్లకు ఎమ్మెల్యే ఏలూరి శుభాకాంక్షలు తెలిపారు.

**కమిటీలు ఇలా..**

**బొల్లపల్లి పిఎసిఎస్:**
చైర్మన్ గొట్టిపాటి నరసింహారావు, డైరెక్టర్ తాటి ఆంజనేయులు
డైరెక్టర్ ఇందుర్తి ఖాజారావు

**ద్రోణాదుల పిఎసిఎస్ :**
చైర్మన్ ముప్పరాజు ఆంజనేయులు
డైరెక్టర్ గంజి వీరంజనేయులు డైరెక్టర్ గోగుమళ్ల జేమ్స్

**దగ్గుబాడు పిఎసిఎస్**
చైర్మన్ చుండి చిన్న మస్తాన్ రావు.
డైరెక్టర్ ముళ్ళ సూరజ్. డైరెక్టర్ కాకి జాన్

**రమణయపాలెం పిఎసిఎస్**
చైర్మన్ పాలేటి కోటేశ్వరావు. డైరెక్టర్ కొల్ల సాంబయ్య.
డైరెక్టర్ షేక్ అబూబాకర్

**యద్దనపూడి పిఎసిఎస్**
చైర్మన్ అమ్మినేని వెంకటేశ్వర్లుడైరెక్టర్ సురిసేట్టి అంకమ్మ రాజు,
డైరెక్టర్ పసుపులేటి రవిచంద్రబాబు

**భీమవరం పిఎసిఎస్**
చైర్మన్ రాయపాటి వెంకట్రావు, డైరెక్టర్ మందలపు శేషయ్య, డైరెక్టర్ చలిచం గోపాల స్వామి

**ఇంకొల్లు పిఎసిఎస్**
చైర్మన్ కర్రీ శ్రీనివాసరావు, డైరెక్టర్ గోరంట్ల నాగేశ్వరరావు,
డైరెక్టర్ మన్నెం ఏసుబాబు

**కొణికి పిఎసిఎస్**
చైర్మన్ బోడెంపూడి సుబ్బారావు,
డైరెక్టర్ కంచర్లపల్లి సుబ్బారావు, డైరెక్టర్ పావులూరి రామారావు

**పావులూరు పిఎసిఎస్**
చైర్మన్ నారిశెట్టి రాంబాబు, డైరెక్టర్ గంజి నాగేశ్వరరావు,
డైరెక్టర్ కామేపల్లి తాతారావు

**సంతరావూరు పిఎసిఎస్**
చైర్మన్ యార్లగడ్డ లక్ష్మి, డైరెక్టర్ మైల ప్రసాద్,
డైరెక్టర్ బండారు ఆంజనేయులు

**ఆదిపూడి పిఎసిఎస్**
చైర్మన్ దండా శ్రీనివాసరావు, డైరెక్టర్ బోడావుల మల్లికార్జునరావు,
డైరెక్టర్ బండారు నారాయణ

**నాయుడువారి పాలెం పిఎసిఎస్**
చైర్మన్ జరుగుల శ్రీనివాసరావు,
డైరెక్టర్ పోతిన వెంకటనారాయణ, డైరెక్టర్ పేర్ని చెంచయ్య.

**అన్నంబొట్ల వారిపాలెం పిఎసిఎస్**
చైర్మన్ అప్పలనేని నరేంద్ర బాబు, డైరెక్టర్ గుంటుపల్లి భద్రయ్య, డైరెక్టర్ బిరుదు వీరయ్య.

**బి.మందగుంట పిఎసిఎస్**
చైర్మన్ తెలప్రోలు శ్రీనివాసరావు, డైరెక్టర్ రాయిపూడి ఆశీర్వాదం, డైరెక్టర్ ఫణిదపు శ్రీనివాసరావు.

**నాగులపాలెం పిఎసిఎస్**
చైర్మన్ అద్దగడ సుబ్బరాయుడు, డైరెక్టర్ గుమ్మ శేఖర్ రావు,
డైరెక్టర్ కొల్లా సాంబశివరావు

**నూతలపాడు పిఎసిఎస్**
చైర్మన్ విన్నకోట సతీష్, డైరెక్టర్ అద్దంకి రామ సుబ్బారావు,
డైరెక్టర్ గుమ్మదుల చంద్రశేఖర్.

**పర్చూరు పిఎసిఎస్**
చైర్మన్ కోల్ల చంద్రం, డైరెక్టర్ గద్దె లక్ష్మణుడు,
డైరెక్టర్ ములవిశాల గురు ప్రసాద్

**పోతుకట్ల పిఎసిఎస్**
చైర్మన్ యర్ర వాసు బాబు, డైరెక్టర్ నక్క నాగ పోతురాజు, డైరెక్టర్ కతారి సుధాకర్ రావు

**వీరన్నపాలెం పిఎసిఎస్**
చైర్మన్ గోరంట్ల హరికృష్ణ, డైరెక్టర్ గుత్తా భాస్కరరావు, డైరెక్టర్ నత్తల శేషయ్య.

# రైతులు ఆధునిక సశరక్షణ పద్ధతులను పాటించాలి

**డి ఆర్ సి ట్రైనింగ్ కోఆర్డినేటర్ రజనీకుమారి**



**పొదిలి, పెన్ పవర్, జూలై 15**

రైతులు ఆధునిక సశరక్షణ పద్ధతులను పాటించాలని జిల్లా రైతు సేవా కేంద్రం శిక్షణ కోఆర్డినేటర్ రజనీకుమారి చెప్పారు మంగళవారం నాడు మర్రిపూడి మండలం లోని కెల్లంపల్లి గ్రామంలో ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన 20 25 11 భాగంగా మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రజనీకుమారి మాట్లాడుతూ రైతులు ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిన నేపథ్యంలో మేలైన యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు డిఆర్ సి వ్యవసాయాధికారిని శైలజ మాట్లాడుతూ రైతులు సాగు చేసే పంటల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్ల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మూడవరోజు వినూత్నంగా అర్ధ నగ్న నిరసనతో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు




**గిద్దలూరు పెన్ పవర్ జులై 15**

తమ డిమాండ్లు పరిష్కారం చేయాలని కోరుతూ మంగళవారం గిద్దలూరు మున్సిపల్ కార్యాలయం దగ్గర మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు వినూత్నంగా అర్ధనగ్న నిరసన తెలిపారు . సందర్భంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక సంఘం నాయకులు వై మౌలాలి పి మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ జీవో నెంబర్ 36 ప్రకారం క్యాటగిరి వైజ్ గా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనిరసన లో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక సంఘం నాయకులు కే పుల్లయ్య, రంగస్వామి, నాగయ్య, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 20,21న అంగన్వాడీల రాష్ట్ర మహాసభలు - కారు సాల సుబ్బారావమ్మ

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 15**

ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటి అనుబంధం రాష్ట్ర మహాసభలు సెప్టెంబర్ 20, 21 తేదీలలో ఒంగోలు నిర్వహించనున్నట్లు ఏపీ అంగన్వాడీ వర్కర్స్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారు సాల సుబ్బారావమ్మ తెలిపారు. నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో అంగన్వాడి కార్యకర్తలతో మహాసభల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ శాఖను నిర్వీర్యం చేసి లబ్ధిదారులకు ఆహారం అందకుండా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే ఫేస్ యాప్, ఎఫ్ ఆర్ ఎస్ యాపులు వల్ల లబ్ధిదారులు అంగన్వాడి కేంద్రాలకు వెళ్లి వాళ్లకు రావాల్సినటువంటి పదార్థాలను తీసుకోవాలంటే రెండు మూడు సార్లు తిరగాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. లబ్ధిదారులు ఎన్నిసార్లు అంగన్వాడీ కేంద్రంలో వారికి రావలసినటువంటి పౌష్టికాహారాన్ని తీసుకుంటారో అన్నిసార్లు ఫేస్ యాప్ వెయ్యాలని చెప్పటంతో అన్నిసార్లు




అంగన్వాడీ కేంద్రానికి రావడం మా వల్ల కాదని లబ్ధిదారులు అంటున్నారు. అంటే ఏదో ఒక వంకతో అంగన్వాడి కేంద్రాలను మూసి వేయించే మార్గాన్ని ఆలోచిస్తున్నారని వారు అన్నారు. సెప్టెంబర్ నెలలో ఒంగోలులో జరిగే రాష్ట్ర మహాసభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



అంగన్వాడీలు పట్ల అనుసరిస్తున్న విధానాలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు కార్యాచరణను తీసుకుంటామని ఈ మహాసభలకు అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు ప్రజలు ప్రజాతంత్ర వాదులు అభ్యుదయవాదులు సహాయ సహకారాలు అందించి మహాసభలు జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# పంట బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## మండల వ్యవసాయాధికారి పి మధుబాబు





**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 15**

ఫసల్ భీమా యోజన పథకానికి సంబంధించి నోటిఫ్డి పంటలు అయిన వరి, కంది, సజ్జ,ఎండు మిరప, నువ్వులు,ప్రత్తి పంటలు లు వేసిన రైతులు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకంలో నమోదు చేసులోని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి పి.మధుబాబు తెలిపారు. మంగళవారం చంద్రశేఖరపురం మండలంలోని పెద్దగోగులపల్లి మరియు రామాపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకంలో భాగంగా ఈ సంవత్సరం ఖరీఫ్ 2025 లో ప్రకాశం జిల్లాలో నోటిఫ్డి పంటలుగా వరి, కంది, సజ్జ, ఎండు మిరప, నువ్వులు, పత్తి పంటలు ఎంపిక కాబడినవి అని తెలిపారు,వరి పంటకి ఎకరాకి 860/-,కంది పంటకి 430/- సజ్జ పంటకి 156/-ఎండు మిరప 4500/- నువ్వులు 180/- ప్రత్తి పంటకి 2100/- రూపాయలు ఎకరానికి చెలించవలెన ని,ప్రీమియం చెలించవలసిన రైతులు రైతు సేవా కేంద్రం లోని వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకుల వద్ద పంట సాగు పత్రం తీసుకోని దానితో పాటుగా ఆధార్ కార్డు,పట్టాదారు పాసు పుస్తకం,బ్యాంకు పాసు పుస్తకం జెరాక్స్, ఆధార్ లింక్ ఉన్న ఫోన్ నెంబర్ తీసుకొని సి ఎస్ సి సెంటర్ కి వెళ్లి ప్రీమియం చెల్లించాలని తెలిపారు రసాయన ఎరువులు వాడకానితగ్గించి సేంద్రియ ఎరువులు ఉపయోగించాలి అని,భూసారా పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు ఉపయోగించాలని, కౌలు రైతు కార్డుల వలన ప్రయోజనాల గురించి,పచ్చి రొట్ట విత్తనాలు సాగు చేయడం వలన ఉపయోగాలను గురించి రైతులకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి. శ్రీనివాసులు గ్రామ వ్యవసాయ సహాయకులు ,వి.హరీష్ మరియు ఆయా గ్రామాలలోని రైతులు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన సలహాదారుడిగా డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జులై 15**

జన విజ్ఞాన వేదిక నూతన రాష్ట్ర కమిటీలో ప్రధాన సలహాదారుడిగా డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు ఎంపిక అయ్యారు. జన విజ్ఞాన వేదిక

రాష్ట్ర కమిటీలో జిల్లా నుంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొల్లా మధు, రాష్ట్ర కార్యదర్శిగా కంచర్ల వెంకటేశ్వర్లు, సమతా విభాగంలో కొండమ్మ, ఐటీ విభాగంలో మీనా ఎన్నికైన సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షుడు షేక్ గయాజ్ భాషా అభినందనలు తెలియజేశారు. జనవిజ్ఞాన వేదిక ఆశయాలని మరింత ముందుకు తీసుకువెళ్తామని, వెలుగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయాలని, విద్యా వైద్యం మీద ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని ముఖ్యంగా ప్రతి జిల్లాలో సైన్స్ సెంటర్ ని ప్లానిటోరియం కూడా పెడితే ఎంతో ఉపయోగ ఉంటుందని షేక్ గయాజ్ భాషా అన్నారు. దీనికి సంబంధించినటువంటి తీర్మానాలను ప్రకాశం జిల్లా నుంచి జన విజ్ఞాన వేదిక నేతలు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మహా సభలో తీర్మానాలను ప్రవేశపెట్టారని తెలియజేసారు. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి విద్య వైద్యం సైన్సు తదితర అంశాల మీద పాల్గొనటానికి జనవిజ్ఞాన వేదిక సిద్ధంగా ఉందని ప్రజలకు అవగాహన కల్పిస్తామని జన విజ్ఞాన వేదిక నేతలు పేర్కొన్నారు.

## ఘనంగా దామచర్ల ఆంజనేయులు జయంతి వేడుకలు





**పొన్నలూరు పెన్ పవర్ జులై 15**

మండల కేంద్రమైన పొన్నలూరులో మంగళవారం దివంగత మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు 96వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నేతలు కార్యకర్తలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు మాట్లాడుతూ దామచర్ల ఆంజనేయులు హయాంలోని మండలంలోని అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు ,తాగునీరు అభివృద్ధి చెందాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కర్ణ కోటిరెడ్డి, మండవ ప్రసాద్, మోరుబోయిన మాల్యాద్రి, పల్లపోతు ప్రసాద్,దాసరి కృష్ణారావు, మన్నేం రమణయ్య, పల్లపోతు రమేష్ బాబు,ఉన్నం బసవయ్య, పల్లపోతు వెంకట్రావు, ఉన్నం శ్రీనివాసరావు, రాఘవరెడ్డి, రమణారెడ్డి, మాధవరెడ్డి, ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర, అనుమోలు సుధాకర్, మల్లికార్జునరావు , కంట గోపి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి





**పొన్నలూరు పెన్ పవర్ జులై 15**

మండలంలోని వెల్లటూరు, వెంకుపాలెం గ్రామాలలో మంగళవారం సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, మారి టైం బోర్డు చైర్మన్ సత్య ఆదేశాల మేరకు ప్రతి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు మరియు సంక్షేమ కార్యక్రమాల గురించి దాదాపు 200 కుటుంబాలకు పైగా వివరించి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మన్నెం రమణయ్య, దొంటేటి మధుసూదన్ రావు, అనుమోలు సుధాకర్, యూనిట్ ఇంచార్జ్ చిడిపోతూ శ్రీకాంత్, మండల టిడిపి ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర, గ్రామ పార్టీ అధ్యక్షులు మాదాల ప్రసాద్, సర్పంచ్ జాజుల మల్లికార్జున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడదాం

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు. ఈశ్వరయ్య




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూలై 15**

మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని, ఆ దిశగా ఆగస్టు 20 నుంచి 25 తేది వరకు జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మల లింగం భవనం లో జిల్లా కార్య వర్గ సభ్యులు కే. వీరారెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా సమితి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సనాతన ధర్మం పేరుతో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. విష సంస్కృతికి వ్యతిరేకంగా గ్రామీణ కళారూపాలను ప్రదర్శించాల్సిన అవసరం ఉందన్నారు. జన సమీకరణ నిర్దేశించిన ప్రకారం చేపట్టాలని సూచించారు.జిల్లాకార్యదర్శి ఎం.ఎల్ నారాయణ మాట్లాడుతూ జిల్లాలోని పార్టీ సభ్యులు కుటుంబ సమేతంగా ఈ మహాసభలలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. పూర్వపు కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, అభిమానుల ఇళ్లకు వెళ్ళాలి మహాసభల విషయాలు తెలియజేయాలని సూచించారు. జిల్లా సహాయ కార్యదర్శి ఆ వెంకట్రావు మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర మహాసభల కరపత్రాలను లక్ష కుటుంబాలకు అందించాలని కోరారు. కనిగిరి నియోజకవర్గం నుంచి రెండు లక్షల నిధుల చెక్కును, వైపాలెంనుంచి రు. 80వేల నిధులు, బియ్యం, కొండేపి నియోజకవర్గం నుండి 90వేలు,బియ్యం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అందే నాసరయ్య, వై.రవీంద్రబాబు,సయ్యద్ యాసిన్, యస్. డి.మౌలాలి, షేక్ కాసీం, కొత్తకోట వెంకటేశ్వర్లు,కృష్ణ గౌడ్ , దేవేండ్ల శ్రీను, బాణాల రామయ్య,కె.రామకృష్ణ, ఆర్ విజయ,ఎస్ రావమ్మ, ఆర్. లక్ష్మి, నల్లూరి మురళి, పి ప్రభాకర్, ఆర్.కరుణానిధి, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## అల్లినగరంలో ఆనందోత్సవాలతో పగలు సరిగేసు వేడుకలు

### కులమతాలకు అతీతంగా భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం.

### మేళ తాళాలు, తప్పెట్లతో గ్రామంలో పీర్లతో ఊరేగింపు నిర్వహణ.

**కొమరోలు పెన్ పవర్ జూలై 15.**

కొమరోలు మండలం అల్లినగరం గ్రామంలో మొహరం పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం పగలు సరిగేసు ఆనందోత్సవాలతో నిర్వహించారు. ఆ గ్రామంలోని పీర్ల చావిడిలో గోల్కొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో గతవారం పీర్లను ప్రతిష్టించారు .కాగా ఈనెల 14వ తేదీ సోమవారం చిన్న సరిగేసు నిర్వహించారు .ఆ సందర్భంగా సోమవారం రాత్రి పీర్లను అలంకరించి గ్రామంలో మేళ తాళాలు, తప్పెట్లతో ఊరేగింపు నిర్వహించారు. కాగా మంగళవారం పగలు సరిగేసు ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా మంగళవారం సాయంత్రం ఐదు గంటల నుంచి పీర్లను అలంకరించి పీర్ల చావిడి నుండి వెలుపలికి తీసి గ్రామం లోని వీధులలో తప్పెట్లు, మేళ తాళాలతో భక్తి శ్రద్ధలతో ఆనంద ఉత్సవాలతో ఊరేగింపు నిర్వహించారు. సదరు వేడుకలను తిలకించేందుకు అల్లినగరం గ్రామం తో పాటు పరిసర గ్రామాల ప్రజలు కులమతాలకు అతీతంగా భారీగా తరలివచ్చారు .దీనితో పీర్ల సావిడి ఆవరణ భక్తజన సందోహంతో నిండిపోయింది. బుధవారం పెద్ద సరికేసు నిర్వహించి ,గురువారం పీర్లను స్నానాన్ని తరలించే షహదత్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా ముజావర్లు గోల్కొండ బ్రదర్స్ తెలిపారు. మొహరం వేడుకలను తిలకించేందుకు దూర ప్రాంతాల నుంచి బంధుమిత్రులు తరలిరావడంతో ఆ గ్రామంలో సందడి వాతావరణం నెలకొన్నది. మొహరం వేడుకలు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు వీలుగా ముందు జాగ్రత్త చర్యగా కొమరోలు ఎస్సై నాగరాజు పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసి పర్యవేక్షిస్తున్నారు.



## ఘనంగా ప్రపంచ నైపుణ్య దినోత్సవ వేడుకలు





**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 15**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రపంచ నైపుణ్య దినోత్సవ వేడుకలను మంగళవారం ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నిసా బేగం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ఒకేషనల్ ట్రైనర్స్ ఐటీ ఐటెస్ బి రాధాకృష్ణ, ఎం రవి, ఎలక్ట్రానిక్స్ మహేష్ వివిధ వృత్తులలో నైపుణ్యం పెంపొందించుకునే విధానాలు అవకాశాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ప్రపంచవ్యాప్తంగా జులై 15న ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం నిర్వహించుటకు ప్రభుత్వం ప్రకటించిందని వివిధ రైతులలో నైపుణ్యం సాధించి పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో మంచి ఉన్నత స్థితికి చేరుకోగలరని తెలిపారు అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరుచుకోవాలి

## మండల వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి



**పొదిలి, పెన్ పవర్, జూలై 15**

ప్రభుత్వ సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగపరుచుకోవాలని మండల వ్యవసాయాధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి చెప్పారు మంగళవారం నాడు మండలంలోని కంబాలపాడు, నంది పాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రెడ్డి ఆయా గ్రామాల్లోని రైతులతో సమావేశం జరిపి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు అలాగే రైతులు సాగు చేసే పంటల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు రైతులు మేలైన యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా అధిక ఖర్చులు తగ్గించుకొని, ఎక్కువ దిగుబడులు సాధించుకోవాలని ఆయన సూచించారు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి శైలజ మాట్లాడుతూ రైతులకు మేలైన యాజమాన్య పద్ధతుల పట్ల అవగాహన కల్పించారు అలాగే మండల ఉద్యానవన శాఖ అధికారిని బి ధనలక్ష్మి మాట్లాడుతూ ఉద్యానవన శాఖలో అమలు జరుగుతున్నా వివిధ పథకాల గురించి రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు జ్ఞాన తేజ సుమన్ సుకుమార్, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్రను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 15**

సి ఎస్ పురం సింగిల్ విండో చైర్మన్ గా చెరుకుపల్లి వెంకటరెడ్డి ని, సింగిల్ విండో సభ్యులుగా తోట నారాయణ, దేవండ్ల నాగరాజును నియమించిన సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని కనిగిరి పార్టీ కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, మండల ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, బొబ్బూరి రమేష్ చెరుకుపల్లి వెంకటరెడ్డి మరియు మండల టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సింగిల్ విండో కమిటీని ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా చెరుకుపల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ సింగిల్ విండో బలోపేతానికి కృషి చేస్తానని, రైతులకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు సింగల్ విండో చైర్మన్ గా ఎంపికకు సహకరించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి, మండల టిడిపి అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ



**పొన్నలూరు పెన్ పవర్ జూలై 15**

మండల కేంద్రమైన పొన్నలూరులో మంగళవారం దివంగత మాజీమంత్రి దామచర్ల ఆంజనేయులు 96వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెలగపూడి శ్రీనివాసులు బీసీ కాలనీలో100 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఆంజనేయులు గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, ఆయన హయాంలో మండలంలో గ్రామాలలో రోడ్లు , తాగునీరు సంబంధించి వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేశారు అన్నారు.

## లంపి స్కిన్ టీకాలు వేయించాలి

### పశు వైద్యాధికారి శివరామకృష్ణ



**పొన్నలూరు పెన్ పవర్ జులై 15**

మండలంలోని తెల్ల పశువులు కలిగి ఉన్న పాడి రైతులు ముద్ద చర్మవ్యాధి టీకాలు(లంపి స్కిన్) వేయించుకోవాలని మంగళవారం పశు వైద్యాధికారి జె శివరామకృష్ణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల11నుండి 31 వరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో ఎద్దు ,ఆవు లకు ప్రభుత్వం ఉచితంగా టీకాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకొని ఆవులకు, ఎద్దులకు టీకాలు వేయించాలి తెలిపారు. ఇందులో భాగంగా పొన్నలూరు గ్రామంలోని తెల్ల జాతి పశువులకు టీకాలను వేయడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంపీ స్కిన్ వ్యాధి కేవలం తెల్ల పశువులకుమాత్రమే వస్తుందని అన్నారు.వ్యాధి సోకిన జీవులకు శరీరం మొత్తం బొబ్బలు పుండులు ఏర్పడి, జ్వరం 106 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉండి, ఆకలి లేకుండా నీరసించి చనిపోతాయని అన్నారు. తెల్ల పశువులు టీకాలు వేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక సహాయకులు మాల్యాద్రి, రైతులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపిన వారికి 10 వేలు జరిమానా

### 15 రోజుల జైలు శిక్ష

**బేస్తవారిపేట,పెన్ పవర్ జూలై 15**

బేస్తవారిపేట మండలంలో మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు ద్విచక్ర వాహనదారులకు గిద్దలూరు కోర్టు జరిమానా జైలు శిక్ష విధించింది. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలలో మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుపడగా వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ఒకరికి రూ. 10,000, 15 రోజులు జైలు శిక్ష విధించగా మరొకరికి 30 రోజులు జైలు శిక్ష విధించినట్టు బేస్తవారిపేట ఎస్సై రవీందర్ రెడ్డి తెలిపారు. సందర్భంగా ఎస్సై రవీంద్రారెడ్డి మాట్లాడుతూ చిన్నపిల్లలు వాహనాలు నడిపిన, మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసినట్లు తెలిపారు ఆయన తెలిపారు.

# ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా బొగ్గవరపు సుబ్బారావు ఎన్నిక

### - నూతన కార్యవర్గానికి మాజీ మంత్రి శిద్దా అభినందనలు





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 15**

ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులు గా దర్శి పట్టణానికి చెందిన బొగ్గవరపు సుబ్బారావు ఎన్నికైనట్లు జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు తెలియజేసారు.ఈ మేరకు ఒంగోలు ఆర్యవైశ్య భవన్ లో జరిగిన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆర్యవైశ్య జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎన్నికల నిర్వాహక సభ్యులు శిద్దా పాండురంగారావు, పల్లపోతు వెంకటేశ్వర్లు,జలదంకి కృష్ణారావు,గునుపూడి భాస్కర్, పెనుగొండ శ్రీను ఈ మేరకు మీడియాకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో జరిగిన ఒప్పందం మేరకు ప్రస్తుత అధ్యక్షులు కోట హనుమంతరావు పదవీ కాలం ఆగస్టు లో ముగుస్తుందని సెప్టెంబర్ నుండి బొగ్గవరపు సుబ్బారావు అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టే విధంగా ఎన్నికల పరిశీలక కమిటీ, ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్మానం చేసినట్లు తెలిపారు.అనంతరం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బొగ్గవరపు సుబ్బారావు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా నన్ను ఎన్నిక చేసినందుకు ఆర్యవైశ్య పెద్దలకు,ముఖ్యంగా రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు,ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ,పల్లపోతు వెంకటేశ్వర్లు కు తాను కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు సుబ్బారావు తెలిపారు. సెప్టెంబర్ లో పదవి భాద్యతలు చేపట్టిన తరువాత తాను ఆర్యవైశ్య అభ్యున్నతికి నిర్విరామంగా కృషి చేస్తానని మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు, ఆర్యవైశ్య పెద్దలు సహకారం,సలహాలతో; సమాజ సేవలో నిరుపేద ఆర్యవైశ్య వర్గాలకు,,ఆర్థికంగా వెనుక బడిన ఆర్యవైశ్య విద్యార్థులకు,సామజిక సేవలో అండగా ఉంటానని తెలిపారు.అనంతరం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బొగ్గవరపు సుబ్బారావు మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు ని మర్యాదపూర్వకం గా కలసి సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిద్దా మాట్లాడుతూ ఆర్యవైశ్య అభ్యున్నతికి కృషి చేస్తూ సామాజిక అభివృద్ధి చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గునిపూడి భాస్కర్,కూరపాటి సత్యనారాయణ,ముప్వల శ్రీనివాసులు,పబ్బిశెట్టి భాస్కర్, చినిగేపల్లి సురేష్,దేవకీ మహానంది, అచ్యుత సత్యం,జెమిని నాగేశ్వరావు, ఒగ్గు పవన్, సింగంశెట్టి మల్లి, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## చట్టాల పట్ల అవగాహన కలిగించాలి

### - న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇబ్రహీం షరీఫ్






**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 15**

చట్టాల పట్ల అవగాహన కలిగించటం అనేది న్యాయవిద్య అభ్యసిస్తున్న ప్రతి ఒక్క విద్యార్థి యొక్క బాధ్యత అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. మంగళవారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని లా కళాశాల విద్యార్థులతో ఏర్పాటు చేసిన లీగల్ లిటరసీ క్లబ్ ను ఏర్పాటు చేస్తూ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి న్యాయ శాస్త్రం అభ్యసించే విద్యార్థి ప్రత్యామ్నాయ మార్గం ద్వారా సమస్యల పరిష్కారం అనే అంశానికి సంబంధించిన ఐదు పరిష్కార విభాగాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల ప్రకారం ప్రకాశం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మధ్యవర్తిత్వం అనే అంశం మీద అవగాహన కలిగి మధ్యవర్తిత్వం ద్వారా ఏ విధముగా కక్షిదారుల మధ్య వ్యాజ్యాలను పరిష్కరించాలని అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయ కళాశాల కరస్పాండెంట్ సిహెచ్. రామకృష్ణారావు, కళాశాల ప్రిన్సిపల్ కే. నటరాజ్ కుమార్ పాల్గొన్నారు.

## కేసుల పరిష్కారంలో మధ్యవర్తిత్వానికి అధిక ప్రాధాన్యత

### పొదిలి జూనియర్ సివిల్ జడ్జి ప్రత్యూష వెల్లడి




**పొదిలి, పెన్ పవర్, జూలై 15**

ప్రస్తుత సమాజంలో కోర్టు కేసులు త్వరగా పరిష్కరించుకునేందుకు మధ్యవర్తిత్వానికి అధిక ప్రాధాన్యత ఏర్పడిందని పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వి ప్రత్యూష చెప్పారు మంగళవారం నాడు దేశం కోసం మధ్యవర్తిత్వం అవగాహన వారోత్సవాల్లో భాగంగా స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్ ను ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి ప్రత్యూష మాట్లాడుతూ ప్రజలు క్షణికావేశాలకు లోనై కక్షలు కార్పన్యాలు పెంచుకోవద్దన్నారు అలాగే చిన్నపాటి విషయాలకు కూడా పోలీస్ స్టేషన్లు, కోర్టులకు వెళ్లి భయ ప్రయాసలు పడవద్దని న్యాయమూర్తి ప్రత్యూష సూచించారు పొదిలి కోర్టు లో ఇద్దరు మధ్యవర్తులను రాష్ట్ర లీగల్ సర్వీసెస్ నియమించడం జరిగిందని ఆమె తెలిపారు కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవడం ద్వారా కోర్టు కేసులను మధ్యవర్తిత్వం వల్ల సులువుగా పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి ప్రత్యూష కోరారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంవి రమణ కిషోర్, అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ షేక్ షబ్బీర్, న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## బీజేపీ సుపరిపాలనపై కరపత్రాల పంపిణీ

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జూలై15**



మార్కాపురం మండలం శివరాంపురం గ్రామంలో బిజెపి మండలం ఇన్చార్జి శాతరాజు పల్లి వెంకట ప్రవీణ్ ఆధ్వర్యంలో బీజేపీ 11 సంవత్సరాల సేవా సుపరిపాలన పేదల సంక్షేమం పేరుతో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి నియోజక వర్గం ఇన్చార్జ్ పీవీ కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి తో అభివృద్ధి జరుగుతున్నటువంటి సంక్షేమ పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్నవేనని, ప్రజలు సద్వినియోగపరచుకొని పేదలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వెనుకబడిన ప్రాంతాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం 1290 కోట్ల రూపాయలను విడుదల చేసి ప్రతి ఇంటికి మంచినీరు అందించే విధంగా పనులు ప్రారంభించిన ఘనత బీజేపీ కే దక్కుతుందని తెలిపారు. దేశ అభివృద్ధి దేశ రక్షణ ఎన్డీఏ కూటమితోనే సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం బిజెపి మండల కన్వీనర్ గుమ్మ రాఘవేంద్ర, వెంకటేశ్వర్లు, గౌడ్ వెంకటేశ్వర రెడ్డి,బిజెపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 17న విద్యుత్ అదాలత్

### - ఈ.ఈ ఎం.హరిబాబు



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 15**

ఒంగోలు అన్నవరప్పాడులో గల సర్కిల్ ఆఫీస్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు గురువారం తే.17 న ఉదయం 10:30గంటల నుంచి మధ్యాహ్నం 01:30గంటల వరకు విద్యుత్ అదాలత్ జరుగుతుందని ఒంగోలు ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ (ఆపరేషన్) ఎం.హరిబాబు తెలిపారు. కన్జ్యూమర్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ ఫోరం విజయవాడ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి సీజీఆర్ఎఫ్ చైర్మన్ ఎన్. విక్టర్ ఇమ్మానియేల్, ఫోరం సభ్యులు ఒంగోలు ఆపరేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కట్టా. వెంకటేశ్వర్లు, విద్యుత్ అధికారులు పాల్గొంటారన్నారు. ఒంగోలు డివిజన్ పరిధిలోని ఒంగోలు , కొత్తపట్నం, టంగుటూరు, సంతనూతలపాడు , నాగులుప్పలపాడు , మద్దిపాడు, చీమకుర్తి మండలాల విద్యుత్ వినియోగదారులు తమ ఫిర్యాదులను రాత పూర్వకంగా తెలియజేయాలన్నారు. సర్వీస్ కనెక్షన్, పూర్తి అడ్రస్, సెల్ నెంబర్ తో అర్జీ ఇవ్వాలన్నారు. అందులో విద్యుత్ అంతరాయాలు హెచ్చుతగ్గులు, మీటర్ సమస్యలు, బిల్లుల సమస్యలు, విద్యుత్ సరఫరాకు సంబంధించిన ఏ సమస్య అయిన ఈ సమావేశంలో తెలియజేయాలన్నారు. సమావేశంలో నమోదు చేసుకున్న సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ.ఈ హరిబాబు కోరారు.

## విద్యార్థులకు విద్యాసామగ్రిని అందజేసిన శ్రీనివాస వర్మ



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 15**

మండలంలోని చింతపూడి నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 9, 10 తరగతుల విద్యార్థినీ, విద్యార్థులకు చింతపూడి గ్రామమునకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త దాత శ్రీనివాస్ వర్మ సొంత నిధులతో తెలుగు, హిందీ, ఇంగ్లీష్, కాపీ రైటింగ్ నోట్ బుక్స్, జామెంట్రీ బాక్స్, పెన్నులు, పెన్సిల్స్ మొదలైన సామాగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూదాల డేవిడ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు ఈ కార్యక్రమంనకు ముఖ్యఅతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు జె ప్రసాద్ రావు, రాజాల కొండారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి దాత శ్రీనివాస్ వర్మ అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు విద్యార్థినీ విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూదాల డేవిడ్, గ్రామ సర్పంచ్ వసంత కుమార్ రాజు, మాజీ సర్పంచ్ గుంటిమడుగు శ్రీనివాసులు, డీలర్ కృష్ణ, రిటైర్డ్ టీచర్ ఆస్తి వీరాంజనేయులు, ఉపాధ్యాయులు కిరణ్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ నివేశన స్థలం మంజూరు

## - జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ






**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 15**

రానున్న మూడు సంవత్సరాలలో రాష్ట్రంలో ఇల్లు లేని వారు ఉండరాదన్న లక్ష్యంతో అర్హులైన ప్రతి లబ్దిదారునికి రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నివేశన స్థలాలు మంజూరు చేయడం జరుగుచున్నదని, అందులో భాగంగా ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన లబ్దిదారుల వివరాలను పెండింగ్ లో లేకుండా ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయడంతో పాటు ఇంటి పట్టాల రీ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, తహసిల్దార్ల ను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లతో సమావేశమై హౌసింగ్ ఫర్ ఆల్ కింద ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన, పిజిఆర్ఎస్ లో రెవెన్యూ అంశాలపై వచ్చిన దరఖాస్తుల పెండెన్సి, ఇంటి పట్టాల రీ వెరిఫికేషన్ ప్రక్రియ, రీ సర్వే పురోగతి, కౌలు రైతులకు పంట సాగుదారు హక్కుల కార్డు ల మంజూరు, నిత్యావసర సరుకుల పంపిణీ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ, హౌసింగ్ ఫర్ ఆల్ కింద ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన లబ్దిదారుల వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఇంటి పట్టాల రీ వెరిఫికేషన్ పై తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్, తహసిల్దార్లను ఆదేశించారు. జిల్లాల్లో పిజిఆర్ఎస్ లో రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి ఆయా దరఖాస్తులను, సమస్యలను పెండింగ్ లో లేకుండా సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రీ ఓపెన్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. రీ సర్వే పురోగతిపై సమీక్షిస్తూ, నిర్దేసించిన గడువులోపు రీ సర్వే ప్రక్రియను పూర్తీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. సిసిఆర్సి కార్డుల మంజురుకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నిజమైన కౌలు రైతులకు సీసీఆర్సి కార్డులు మంజూరు చేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. జిల్లా లో నిత్యావసర సరుకుల పంపిణీ ప్రక్రియ పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో సమావేశంలో ఎస్.డి.సి లు వరకుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస రావు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, డిఎస్ఓ పద్మశ్రీ, జిల్లా సర్వ్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ భాషా, తదితర అధికారులు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి లైసెన్సు లేకుండా వాహనం నడిపిన వ్యక్తికి జరిమానా జైలు శిక్ష



**గిద్దలూరు పెన్ పవర్ జూలై 15**

మద్యం సేవించి, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన కేసు లో మేకల సతీష్ కుమార్ అను అతనికి గిద్దలూరు జడ్జి భరత్ చంద్ర 80 రోజులు జైలు శిక్ష, మరియు 10,000 జరిమానా విధిస్తూ మంగళవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. తాగి వాహనం నడిపిన వారికి జరిమానా జైలు శిక్ష.. బేస్తవారిపేట మండలంలో మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు ద్విచక్ర వాహనదారులకు గిద్దలూరు కోర్టు జరిమానా జైలు శిక్ష విధించింది. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలలో మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుపడగా వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ఒకరికి రూ. 10,000, 15 రోజులు జైలు శిక్ష విధించగా మరొకరికి 30 రోజులు జైలు శిక్ష విధించారు.

## బి ఎల్ వో లకు నేషనల్ ట్రైనింగ్ ప్రోగ్రాం






**బేస్తవారిపేట, పెన్ పవర్ జూలై 15:**

బెస్తవారిపేట మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని మండల తహసిల్దార్ జితేంద్ర కుమార్ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు వెంకట శివరామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా వెంకట శివరామిరెడ్డి మాట్లాడుతూ ఓటరు కార్డుల జారీకి బూతులు లెవెల్ అధికారుల పాత్ర చాలా కీలకమని అన్నారు. ఓటర్ల చేర్పులు తొలగింపులు ప్రక్రియను నిష్పక్షపాతంగా చేయాలని ఆయన అన్నారు బూత్ లెవెల్ అధికారులు ఎన్నికల కమిషన్ ఆదేశాలను తప్పకుండా పాటించాలన్నారు. ఫారం 7. గురించి డిస్ప్లే ద్వారా వివరించడం జరిగింది. ఆన్లైన్లో పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి ధృవ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి ఇబ్రహీం. మండల ఉప తహసిల్దార్ భారతి బాయ్ రీసర్వేడిటి సలీం బాషా రెవిన్యూ ఇన్స్పెక్టర్ కాశయ్య. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ లో తాతయ్య నాకు స్ఫూర్తి

### - ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు

### - ఘనంగా మాజీ మంత్రి దివంగత దామచర్ల ఆంజనేయులు 96వ జయంతి వేడుకలు





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 15**

నిజాయితీగా వ్యవహరించడం, నిస్వార్ధంగా ప్రజాసేవ చేయటం, నిబద్ధతగా పార్టీ ఆదేశాలను అమలు చేయడంలో తాతయ్య దివంగత మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు నుంచి నేర్చుకున్నవేనని, వారి ఆశయాలను కొనసాగిస్తూ నిస్వార్ధంగా పేద ప్రజలకు సేవలను అందించడంలో ఆయనే నాకు స్ఫూర్తి అని ఒంగోలు శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మార్కెటింగ్, వ్యవసాయ గిడ్డంగుల శాఖా మంత్రి దివంగత దామచర్ల ఆంజనేయులు 96వ జయంతి సందర్భంగా ఒంగోలులోని బాపూజీ కాంప్లెక్స్ వద్ద గల ఆయన విగ్రహానికి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ తాతయ్య దామచర్ల ఆంజనేయులు స్ఫూర్తితో ఆయన రాజకీయ వారసుడిగా రాజకీయ ప్రవేశం చేశానని, పేద ప్రజలకు నిస్వార్ధంగా సేవలు అందించడమే కాకుండా అవినీతి రహితంగా పాలన అందిస్తూ, నిబద్ధతగా పార్టీకి సేవలు అందిస్తానని జనార్ధన్ రావు అన్నారు. అనంతరం గుంటూరు రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దామచర్ల ఆంజనేయులు పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, దామచర్ల కుటుంబ అభిమానులు ఏర్పాటు చేసిన కేకును దామచర్ల జనార్ధన్ రావు కట్ చేసి అభిమానులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో ఇనకొండ సుబ్రహ్మణ్యం, బండారు మదన్, రాచగర్ల వెంకట్రావు, సింగరాజు రాంబాబు, యక్కల తులశీరావు, టీవీ శ్రీరామ మూర్తి, పఠాన్ హనీఫ్ ఖాన్ పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి, కొఠారి నాగేశ్వరరావు, గుర్రాల రాజ్ విమల్,తాతా ప్రసాద్, కమ్మ వెంకటేశ్వర్లు,పల్లపోతు వెంకటేశ్వర్లు, కామరాజు గడ్డ కుసుమకుమారి,అరుణ, రావూరి పద్మజ, పెద్ది శెట్టి వరలక్ష్మి, పసుపులేటి సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు , పురుగు మందులు దుకాణాల పై రాష్ట్ర తనిఖీ బృందం ఆకస్మిక తనిఖీ





**గిద్దలూరు పెన్ పవర్ జూలై 15**

గిద్దలూరు పట్టణంలోని పలు విత్తనాలు, ఎరువులు , పురుగు మందులు దుకాణాల పై రాష్ట్ర తనిఖీ బృందం మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీ లో టి. శ్రీనివాస రావు, సహాయ వ్యవసాయ సంచాలకులు మంగళగిరి, విజిలన్స్ , ఎన్ఫోర్స్మెంట్ అధికారి, నెల్లూరు షేక్ సుభాని పాల్గొని విత్తనాలు, ఎరువులు, పురుగుమందులకు సంబంధించిన లైసెన్సులు,స్టాక్ రిజిస్టర్లు,బిల్ బుక్కులు, ఇన్వాయిసులు, ప్రిన్సిపుల్ సర్టిఫికెట్స్, గోడౌన్స్ మొదలైనవి తనిఖీ చేశారు. ఎమ్మార్పీ ధరలు కంటే అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని, రైతులు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా రసీదులు ఇవ్వాలని, కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన అన్ని పత్రాలను ఉంచుకోవాలని, స్టాక్ నిల్వలు, ధరల పట్టిక రైతులందరికీ కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని, గడువు ముగిసిన వాటిని వేరు చేసి బయట పెట్టుకోవాలని, కొత్తగా స్టాకు వచ్చినప్పుడు సంబంధిత వ్యవసాయ అధికారికి తెలియజేయాలని,ఎక్కడ తప్పిదం జరిగినా కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. చీతీరాల నాగేశ్వరరావు షాపు నందు సంబంధిత ప్రిన్సిపుల్ సర్టిఫికెట్లు అందుబాటులో లేనందున 34 మెట్రిక్ టన్నులు ఎరువులు రూ. 971000/- శ్రీ కృష్ణ ట్రేడర్స్ 91 లీటర్/ కేజీలు రూ. 270260/- అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. శ్రీనివాస నాయక్, వ్యవసాయ అధికారి,జిల్లా వ్యవసాయధికారి కార్యాలయం, ఒంగోలు, షేక్ మహబూబ్ బాషా,సహాయ వ్యవసాయ సంచాలకులు, గిద్దలూరు, మండల వ్యవసాయాధికారి, గిద్దలూరు విజయ భాస్కర్ రెడ్డి. వై పాల్గొన్నారు.

# మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులు కంపెనీ ప్రతినిధులతో అగ్రిమెంట్ తీసుకోవాలి

**బేస్తవారిపేట, పెన్ పవర్ జూలై 15**

మండలంలోని జె సి అగ్రహారం మరియు మల్లాపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బేస్తవారిపేట వ్యవసాయ అధికారి అబ్దుల్ రఫీక్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ రఫీక్ మాట్లాడుతూ మొక్కజొన్న పైరును విత్తన ఉత్పత్తి కొరకు సాగు చేసే రైతులు విత్తనొత్పత్తి కంపెనీ ప్రతినిధుల నుండి అగ్రిమెంట్ తీసుకున్న తర్వాతనే సాగు చేయాలని తెలిపారు.అలాగే రైతులు ఎరువుల దుకాణాల నందు విత్తనములు, ఎరువులు, పురుగు మందులు మొదలైనవి ఏవి కొనుగోలు చేసిన దుకాణ యజమానుల నుండి అడిగి




రసీదులు పొందవలెనని అలా తీసుకున్న రసీదులను మరియు ప్యాకెట్లను భద్రంగా ఉంచుకోవాలని తెలియజేసినారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద ప్రభుత్వము మన ప్రకాశం జిల్లాలో వరి,కంది, ఎండుమిరప,మినుము సజ్జ పైర్లు ఎంపిక కావడం జరిగిందని కావున పై పైర్లు వేసిన రైతులందరూ మీసేవ కేంద్రాల నందు క్రాఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి పీఎం ఎఫ్బి వై పథకంలో నమోదు చేయించుకోవాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ అబ్దుల్ రఫీక్, వ్యవసాయ విస్తరణాధికారి ఎన్ ఆది గణేష్ ఆర్ ఎస్ కే సిబ్బంది ఎం బాలేశ్వరయ్య మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## సీనియర్ అసిస్టెంట్ లుగా పదోన్నతి - అభినందించిన ఎస్పీ







**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 15**

జిల్లా పోలీసు కార్యాలయంలోని పరిపాలనా విభాగంలో జూనియర్ అసిస్టెంట్ లు గా విధులు నిర్వహిస్తున్న పి.ఎస్.ఎస్ కోటేశ్వరరావు, కే.ప్రభాకర వర్మ లకు సీనియర్ అసిస్టెంట్ లుగా పదోన్నతి పొందారు. మంగళవారం జిల్లా ఎస్ప కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారికి అభినందనలు తెలియజేశారు.

## బేస్తవారిపేట గ్రామపంచాయతీలో కేంద్ర బృందం పర్యటన.




**బేస్తవారిపేట, పెన్ పవర్ జూలై 15:**

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025 కార్యక్రమంలో భాగంగా మంగళవారం కేంద్ర బృంద సభ్యులు జీ రవి వర్మ. ఖాజావలి బేస్తవారిపేట గ్రామపంచాయతీలో మంగళవారం పర్యటించారు. పారిశుధ్యం మరియు మురుగు నీటి నిర్వహణ తడి చెత్త పొడి చెత్త సక్రమ నిర్వహణ ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డు సందర్శించి కంపోస్టు తయారీ గురించి మరుగుదొడ్ల వినియోగం గురించి కుటుంబాల వారితో విచారణ చేశారు. అంగన్వాడి సెంటర్ లో మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాఠశాలలు ప్రార్ధన మందిరాలు వద్ద పారిశుద్ధ్య పరిస్థితుల గురించి సర్వే నిర్వహించి గ్రామపంచాయతీకి ర్యాంకు ఇవ్వడం జరుగుతుందని కేంద్ర బృందం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏవి రంగనాయకులు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ తావునాయక్. ఈ ఓ ఆర్ డి పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి. ఇంజనీరింగ్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాలల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్ జూలై 15**

బాలల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు అందరు సమష్టిగా కృషి చేయాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. బంగారు బాల్యం కార్యక్రమమును అనుసరించి ప్రపంచ బాలల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవమును పురస్కరించుకొని పక్షం రోజులు జరిగే అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఐ సి డి ఎస్,బంగారు బాల్యం కమిటీ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్, సార్డ్స్ సంస్థ ల సంయుక్త ఆధ్వర్యంలో కనిగిరి పట్టణం లోని పివిఆర్ పార్క్ నందు బాలల అక్రమ రవాణా పై అవగాహన కలిగించారు. ఈసందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ బాలలను అక్రమ రవాణా చేయడం, అమ్మడం, కొనడం, బలవంతంగా, ప్రలోభపెట్టి తరలించడం నేరమన్నారు. అధిక శాతం అణగారిన వర్గాల బాలల ఈ అక్రమ రవాణా బారిన పడుతున్నారని వారిని కాపాడాలన్నారు.సి డి పి ఓ సరోజిని మాట్లాడుతూ బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయడం వలన బాలల అక్రమ రవాణా నిరోధించవచ్చునని బాల్య వివాహాల నిషేధం పై అవగాహన కలిగించారు. బాలల అక్రమ రవాణా సంఘటనలు ఎదురైతే చైల్డ్లైన్ 1098 పోలీస్ 100, ఒన్ నేషన్ ఒన్ నెంబర్ 112 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ బాలబాలికలపై వేధింపులకు పాల్పడినా, అసాంఘిక చర్యలు జరిగినా, అసభ్యకర ఫొటోలు తీసి ఆన్లైన్లో పెట్టినా పోలీస్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుమతి, సార్డ్స్ సంస్థ, గుడ్ హెల్ప్, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# 16వ తేదీన కూడా కొమరోలు మండలంలోని మూడు పంచాయతీలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

### రాజుపాలెం సబ్ స్టేషన్ పరిధిలోని ముక్తాపురం అగ్రికల్చర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత.

### కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు ప్రకటన



**కొమరోలు పెన్ పవర్ జూలై 15**

కొమరోలు మండలంలోని కొమరోలు, చింతలపల్లి, సురవారిపల్లె పంచాయతీలలోని గ్రామాలతో పాటు రాజుపాలెం సబ్ స్టేషన్ పరిధిలోని ముక్తాపురం అగ్రికల్చర్ ఫీడర్ పరిధిలో బుధ వారం కూడా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆర్ డి ఎస్ ఎస్ పథకం ద్వారా కొత్త లైన్లు ఏర్పాటు చేసే కార్యక్రమంలో భాగంగా కొమరోలు, సురవారిపల్లె ,చింతల పల్లె, పంచాయతీలలోని గ్రామాలలో కొత్త లైన్లు ఏర్పాటు చేస్తున్నామని అందువల్ల ఈనెల 16వ తేదీ బుధవారం కూడా ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. అలాగే రాజుపాలెం సబ్ స్టేషన్ పరిధిలోని ముక్తాపురం అగ్రికల్చర్ ఫీడర్ పరిధిలో కూడ కొత్త లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని అందువల్ల ఈ నెల 16వ తేదీ బుధవారం కూడా ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లుగా ఆయన తెలిపారు .కావున విద్యుత్ వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని విద్యుత్ శాఖ సహకరించాలని ఏఈ శ్రీనివాసులు కోరారు.

# ఘనంగా సి ఎస్ పురంలో పీర్ల గ్రామోత్సవ వేడుకలు





**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 15**

మండల కేంద్రంలోని బ్యాంక్ సెంటర్ లోని పీర్ల చావిడి దగ్గర పీర్ల పండుగ మహోత్సవ వేడుకల సందర్భంగా రెండవ రోజు మంగళవారం ఘనంగా పీర్ల గ్రామోత్సవ వేడుకలను ఆనందోత్సవాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా పీర్లను సావిడి ముజావర్లు, భక్తులు అలంకరించి పీర్ల చావిడి ముందు అగ్నిగుండం తవ్వి వేడుకకు సిద్ధం చేసి గ్రామంలోని ప్రజలందరూ టాక్టర్లతో వంట కలప పురాతన చెట్లు మొద్దులను గుండంలో మంట వేశారు పెద్ద సరిగత్ రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు భక్తులు పీర్లను ఎత్తుకొని అగ్నిగుండంలో ప్రవేశించి నిప్పుల కణాలపై నడిసి భక్తిని చాటుకున్నారు ఈ సందర్భంగా మేళతాళాలతో తప్పేట్లతో ఊరేగింపు నిర్వహించారు ఈ వేడుకలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వేతనాలు పెంచండి

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జూలై 15**

వేతనాలు పెంచాలంటూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. మూడు రోజు అయిన మంగళవారం కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, కార్మికులకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలాగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు కే సుబ్బరాయుడు, ప్రకాశం జిల్లా సిఐటియు నాయకులు డీకేఎం రఫీ, ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.




# స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా ముందుకు సాగుదాం

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు







**కందుకూరు పెన్ పవర్, జూలై 15:**

స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.మంగళవారం కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన విజన్ 2047 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కందుకూరు శాసనసభ ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు "స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికను ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు.

కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన కీలక నిర్ణయాలు:ప్రతి గ్రామానికి తాగునీరు,ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్,యువతకు ఉపాధి అవకాశాలు,పాఠశాలల్లో డిజిటల్ తరగతులు, టాబ్‌లు, క్రీడా పరికరాలు,గ్రామీణ ప్రాంతాల్లో టెలీ మెడిసిన్‌తో కూడిన హాస్పిటల్స్, నియోజకవర్గంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, ఉద్యోగ మేళాలు,సిసి రోడ్లు, వంతెనల ద్వారా మెరుగైన ప్రాథమిక సదుపాయాలు,రైతులకు పలు సబ్సిడీ పథకాలు పైన తెలిపినప్రధాన లక్ష్యాలను సాధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మనందరం కలిసికట్టుగా కృషి చేస్తే, 2047 నాటికి మన రాష్ట్రాన్ని దేశానికి మోడల్‌గా తీర్చిదిద్దుకోవచ్చని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 2047 విజన్ కమిటీ సభ్యులు ఉన్నం వీరాస్వామి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉద్యాన కళాశాల వార్షికోత్సవ వేడుకలు






**కందుకూరు పెన్ పవర్, జూలై 15**

డాక్టర్ వైయస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యాన కళాశాల చినలాటరిపిలో కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅ అతిథిగా డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ (విశ్వ విద్యాలయ విద్యార్థుల వ్యవహారాల అధికారిణి) డా.యస్. సూర్యకుమారి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. ఈసందర్భంగా సిటిఆర్ఐకు చెందిన ప్రముఖ శాస్త్రవేత్తలు కూడా హాజరై తమ పరిశోధనల గురించి వివరించారు. కళాశాల (ప్రిన్సిపాల్) అసోసియేట్ జైన్ డా. వి. విజయ భాస్కర్ అధ్యక్షత వహించి, కళాశాల ఆవరణలో క్రొత్తగా "మిల్లెట్ల ఉత్పత్తి ప్రాజెక్ట్" గురించి వివరించి, తద్వార స్థానిక రైతులకు మిల్లెట్ల సాగుపై అవగాహన పెంచడం, నూతన పద్ధతులను పరిచయం ముఖ్య లక్షమని వివరించి, ప్రాజెక్టకు సంబంధించిన రిపోర్టను విడుదల చేశారు. విద్యార్థులు వివిధ నృత్యాలు, పాటలు, నాటికలు అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వివిధ బహుమతులు, ప్రశంసా పత్రాలు వివిధ రంగాల్లో గెలిచిన విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సూర్యకుమారి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే కాకుండా సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడంలో దోహద పడతాయి అని తెలిపారు. ఈ వేడుకలో వివిధ బోధనా బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల వ్యవహార విద్యార్థుల అధికారిణి డాక్టర్ పవిత్ర నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ అనురాధ, డాక్టర్ హరిబాబు, డాక్టర్ పద్మలత, డాక్టర్ శిరీష, డాక్టర్ ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సాయిమందిరంలోని విశేష పూజలో పాల్గొన్న మాజీ మంత్రి










**కందుకూరు పెన్ పవర్, జూలై 15:**

ఉలవపాడు మండలంలోని రాజుపాలెంలోని రత్న సాయి సురక్షిత మందిరంలో మంగళవారం జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి పాల్గొన్నారు. సిద్ద యోగి రామ్ రతన్ జీ విగ్రహ ప్రతిష్ఠ, అంగులీ స్థాపన 6వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. అభిషేకం కార్యక్రమంలో మహీధర్ రెడ్డి స్వయంగా పాల్గొన్నారు. ఉదయం 8 గంటలకు గురువు విగ్రహ మూర్తికి పంచామృతం, అభిషేకం నిర్వహించారు. 9 గంటలకు సాయి గాయత్రి నిత్య హోమం నిర్వహించారు. 10 గంటలకు నామ సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. 12 గంటలకు హారతి అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# గోవా గవర్నర్‌గా నియమితులైన అశోక్ గజపతిరాజుకు శుభాకాంక్షలు

### మాజీ ఎమ్మెల్యే దివి శివరాం



**కందుకూరు పెన్ పవర్, జూలై 15**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు , కేంద్ర మాజీ మంత్రి, డాక్టర్ పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా రాష్ట్రానికి గవర్నర్ గా నియమితులైన శుభసందర్భంగా మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శివరాం మాట్లాడుతూ మేము మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత శాసనసభ లోపల , బయట నాలాంటి యువ శాసనసభ్యులకు రాజకీయాలు , సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగేలా అశోక్ గజపతిరాజు తీర్చిదిద్దారని అలాంటివారికి గవర్నర్ పదవి రావడం సంతోషించదగ్గ పరిణామం అన్నారు. డాక్టర్ అశోక్ గజపతిరాజు ను గోవా రాష్ట్రానికి గవర్నర్ గా నియమించిన భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కు , భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

# కరేడులో నేడు బుర్రా పర్యటన

**కందుకూరు పెన్ పవర్, జూలై 15**

కరేడు చుట్టుపక్కల ప్రాంతాలలో భూములను చంద్రబాబు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న దానిని నిరసిస్తూ గ్రామ రైతులు భూసేకరణకు వ్యతిరేకంగా చేస్తున్న రైతులకు మద్దతుగా కరేడు గ్రామాల్లో వైఎస్ఆర్సిపి ఇన్చార్జి,మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ బుధవారం ఉదయం 9 గంటల నుండి పర్యటించనున్నారు. కరేడు ప్రాంతంలోని రైతులను మత్స్యకారులను వ్యవసాయ కూలీలను స్వయంగా కలిసి రైతు భూ సేకరణ పోరాటానికి మద్దతుగా సంఘీభావం తెలియజేయునున్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన రైతులు భూ వ్యతిరేక ఉద్యమాన్ని తీవ్రతరం చేయడానికి సిద్ధమవుతున్న తరుణంలో బుర్రా పర్యటన ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఉదయం 11 గంటలకు ఉలవపాడు లో విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి వాటిని సద్వినియోగం చేసుకోవాలి.

## పేద నిరుపేదల సౌకర్యార్థం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పలు కేంద్ర ప్రభుత్వ పథకాలు.

## కొమరోలు యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో అల్లినగరంలో అవగాహన సదస్సు నిర్వహణ.







**కొమరోలు పెన్ పవర్ జూలై 15.**

పేద నిరుపేదల అభ్యున్నతి కొరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల అవగాహన కలిగి ఉండి వాటిని సద్వినియోగం చేసుకోవాలని కొమరోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ షేక్ అబ్దుల్ ఫరూక్ పేర్కొన్నారు. యూనియన్ బ్యాంక్ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు కొమరోలు లోని యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం కొమరోలు మండలం అల్లినగరం గ్రామంలో జన సురక్ష ,కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఆ సందర్భంగా ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొమరోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ అబ్దుల్ ఫరూక్ మాట్లాడుతూ, పేద, నిరుపేదలకు మెరుగైన జీవనోపాధి సౌకర్యాలు కల్పించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. వాటిలో జన సురక్ష పథకం ,ప్రధానమంత్రి యోజన పథకం ,అటల్ యోజన పథకం, ప్రధానమంత్రి సురక్ష యోజన పథకం, జీవనజ్యోతి యోజన పథకం ,ప్రధానమంత్రి జన్ ధన్ యోజన పథకం ,ప్రధానమంత్రి కిసాన్ మాన్ ధన్ యోజన పథకం, నేషనల్ పెన్షన్ సిస్టం, సురక్ష సమృద్ధి యోజన పథకం తదితర పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు .సదరు పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు బ్యాంక్ అకౌంట్లు ప్రతి ఒక్కరు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇప్పటివరకు బ్యాంకు అకౌంట్లు లేని లబ్ధిదారులు వెంటనే తమ యూనియన్ బ్యాంకులో అకౌంట్ ఓపెన్ చేసుకొని కేంద్ర ప్రభుత్వ పథకాలను పొంది తమ జీవన విధానాన్ని మెరుగుపరుచుకోవాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్న కొమరోలు ఏపిఎం రఘునాథ బాబు మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళలందరూ కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి పేద నిరుపేదలకు లబ్ధి చేకూరే విధంగా వారికి సహకరించాలని ఆయన కోరారు. అంతేకాక లబ్ధిదారుల కొమరోలు లోని యూనియన్ బ్యాంకు లో అకౌంట్ లో ప్రారంభించుకునే విధంగా వారిని ప్రోత్సహించాలని ఆయన తెలిపారు ఆ కార్యక్రమం లో కొమరోలు యూనియన్ బ్యాంకు బీసీలు బ్రహ్మయ్య, తిరుపతయ్య తో పాటు డిఆర్డిఏ సభ్యులు అల్లినగరం గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి నికలిసిన చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ జులై 15**

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మంగళవారం నాడు రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ జాయింట్ సెక్రెటరీ చే రెడ్డి శ్రీకాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు . ఈసందర్భంగా నియోజకవర్గం లో కార్యకర్తలకి ఉన్న అపోహలు తొలగిస్తూ ప్రస్తుత ఇంచార్జ్ లతోనే పార్టీ నెక్స్ట్ ఎలక్షన్స్ కి వెళ్తుందని, చెప్పారు. మోసపురిత హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అలాగే ఈ కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, నిరంకుశ పాలన లో అన్నీ వర్గాల ప్రజలకు చేస్తున్న ద్రోహన్ని " బాబు షూరిటీ మోసం గ్యారెంటీ " కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అలాగే జగన్ 2.0 లో సంక్షేమ%ళి% అభివృద్ధి తో పాటు కార్యకర్తలు కు పెద్దపీట వేస్తానని హామీ ఇచ్చారని శ్రీకాంత్ తెలిపారు.

# సాదా సీదాగా మండల సర్వ సభ్య సమావేశం



**కొనకన మిట్ల పెన్ పవర్ జులై 15**

మండలంలో నిర్వహించిన సర్వ సభ్య సమావేశం మంగళవారం ఎంపీపీ మురళీ అధ్యక్షతన ఈ సమావేశం సాదా సీదాగా జరిగింది.వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులతో కూడిన ఈ సమావేశం గ్రామీణ అభివృద్ధి, సమస్యల పరిష్కారాలకు వేదికగా నిర్వహించారు. మండలానికి సంబంధించిన వివిధ సమస్యలపై సభలో చర్చ జరిగింది.ముఖ్యంగా తాగునీటి సమస్యలు,రహదారి అభివృద్ధి,పాఠశాలల్లో బోధన పరిస్థితులు,వైద్య సౌకర్యాల లభ్యత వంటి అంశాలపై అధికారులను ప్రశ్నించారు.సర్పంచులు గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను స్పష్టంగా సభ ద్వారా తెలియచేసి సమస్యలకు తగిన పరిష్కారాలు చూపాలని అధికారులను కోరారు.అధికారులు తమ శాఖల పనితీరు,అమలు చేస్తున్న పథకాలు,పురోగతిని వివరించారు.ప్రజల సమస్యలు ప్రభుత్వానికి చేరవేసే బాధ్యత మనందరిదని అందువల్ల ప్రతీ సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించేలా కలిసికట్టుగా పనిచేద్దామని సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ మురళీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఈశ్వరమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు ఏడుకొండలు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు హాజరయ్యారు.

# ముప్పా సురేష్ కు ముందస్తు బెయిల్ తిరస్కరణ

**క్రైమ్ రిపోర్ట్ ఒంగోలు పెన్ పవర్ జూలై 15**

ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం నం. 249/2025లో ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసులో నిందితుడిగా ఉన్న ముప్పా సురేష్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తిరస్కరించింది.ఈ పిటిషన్‌పై వాదనలు ఈనెల 11వ తేదీన న హైకోర్టులో జరిగాయి. వాదనలు విన్న కోర్టు తీర్పు రిజర్వ్ చేయడం జరిగింది. మంగళవారం బెయిలు తిరస్కరిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది.

# కుట్టు మిషన్‌లో ఉచిత శిక్షణ





**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జులై 15**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనైపుణ్యా అభివృద్ధి సంస్థ నాక్ ఎస్సీ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తల్లుపాడు రోడ్ లోని సెరికల్చర్ కార్యాలయంలో ఎస్సీ కమ్యూనిటీ మహిళలకు కుట్టు మిషన్ లో ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రకాశం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్ అర్జున్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీ మహిళలకు పలు కార్యక్రమాలను తెలియజేస్తూ కుట్టు మిషన్ శిక్షణ గురించి టైలరింగ్ యొక్క ప్రాముఖ్యత గురించి మహిళలకు తెలియజేశారు. కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమం మూడు నెలల తర్వాత వారికి ధ్రువీకరణ పత్రము, కుట్టు మిషన్ ,ముద్ర లోన్ ద్వారా లోను సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ భాష, అబ్దుల్ గఫూర్, ట్రైనర్ మోహిబ్బి , డెవలప్మెంట్ కోఆర్డినేటర్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్ట్ 17న సాహిత్య పురస్కారాల ప్రదానం

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 15**

నాగభైరవ సాహిత్యపీఠం జాతీయకవి డాక్టర్ నాగభైరవ కోటేశ్వరరావు పేర ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అనువాద సాహిత్యంపై పురస్కార ప్రదానం కోసం పుస్తకాలను ఆహ్వానించింది.వచ్చిన పుస్తకాలను పరిశీలించి న్యాయనిర్ణేతల అభిప్రాయం మేరకు రు.10,000/- ప్రథమ బహుమతికి ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి రచించిన "నెత్తురునది" నవలను, రు.5,000/- ద్వితీయబహుమతికి శ్రీమతి కోనేరు కల్పన రచించిన "దర్పణం" కథాసంపుటిని ఎంపిక చేసినట్టు సాహితీపీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆగస్టు 17వతేది (ఆదివారం) జరిగే కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేస్తామని,సన్మానం జరుగుతుందని వారు తెలిపారు.

# సినీ నటి సరోజ దేవి మృతి సినీ అభిమానులకు తీరని లోటు

## - ప్రకాశం జిల్లా సంగీత కళాకారుల సమాఖ్య



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూలై 15**

పద్మభూషణ్ బి. సరోజదేవి కన్నడ నాట పుట్టి పోలీస్ ఉద్యోగి అయిన తండ్రి బైరప్ప కు ఉన్న నాటక రంగ ప్రవేశంతో అప్పుడప్పుడు తండ్రితో నాటక సమాజాల కార్యక్రమాలకు వెళ్ళినప్పుడు స్ఫూర్తి పొంది తన 17వ ఏట మహాకవి కాళిదాసు సినిమాలో నటిస్తూ... తొలిసారి వెండితెరపై తళుకులీనారు. ఎంతో అందమైన నటిగా తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషలలో 180 పైగా చిత్రాలలో నటించారు. వీరి కళా నైపుణ్యానికి కేంద్ర ప్రభుత్వం 1992 సం.లో పద్మభూషణ్ పద్మఅవార్డుతో సత్కరించారని, 2009లో ఎన్టీఆర్ అవార్డు వరించిందని ఆలిండియా కళారంగం ప్రకాశం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ చల్లా నాగేశ్వరమ్మ తెలిపారు. మంగళవారం సాయంత్రం ప్రకాశం జిల్లా సంగీత కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో సివిఎన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ ఆవరణలో బి.సరోజా దేవి మృతికి సంతాపంగా వారి చిత్రపటానికి పూలమాలంకృతం చేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అందంతో పాటు అభినయం కూడా కలగలిసిన కథానాయకి బి సరోజా దేవి అని వారి తెలుగులో దాదాపుగా 25 సినిమాలకు పైగా నటించి తెలుగు ప్రేక్షకుల హృదయాలలో నిలచిపోయారని, తమిళనాట కన్నడ చిలుక, కర్ణాటకలో అభినయ సరస్వతిగా బిరుదు పొందారని కొనియాడారు. సంతాప కార్యక్రమంలో డాక్టర్ చల్ల నాగేశ్వరమ్మ, ఏల్చూరి అనంతలక్ష్మి, యు లక్ష్మీ తులసి, తాళ్లూరి శ్రీదేవి, సిహెచ్ శేషారత్నం, నిర్మలమ్మ, యశోద, ఎస్ వెంకటలక్ష్మి, ఎస్ కే బాబు, నక్క సుకుమార్, తబలా పాండు, జెర్మియా, గుర్రం కృష్ణ, కోటేశ్వరరావు, ఆర్మీ కోటేశ్వరరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ను సత్కరించిన టిడిపి నేతలు



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జూలై 15**

మార్కాపురం వ్యవసాయ మార్కెట్ యాడ్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన మాలపాటి వెంకటరెడ్డిని పలువురు అభినందనలు తెలిపారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయం లో మార్కాపురం మండల దళిత టిడిపి నేతలు ఆయనను కలసి పూలమాలలతో దృశ్యాలవలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బుదాల జాన్ డేవిడ్,టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మాకం అబ్రహం, టిడిపి నేతలు సుబ్బారావు, రాజు, ఏసేబు, సంతోష్, టిడిపి నేతలు పాల్గొన్నారు.

# ఘనంగా మద్దిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు

**పొది లి, పెన్ పవర్, జులై 15**

మద్రిపూడి మండల పరిషత్ అధ్యక్షులు వాకా వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం నాడు ఘనంగా జరిగాయి ఆయన నివాసంలో ఎంతో అట్టహాసంగా ఆయన జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా వెంకటరెడ్డి పుట్టినరోజు కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి, ముళ్ళమూరు ఎంపీపీ సుంకర బ్రహ్మానందరెడ్డి, సుంకర అనిల్ రెడ్డి తో పాటు పలువురు వాకా వెంకటరెడ్డి అభిమానులు పాల్గొని తమ శుభాకాంక్షలు తెలియజేశారు.



# జ్యోతిర్లింగంతో దివ్య దక్షిణ యాత్ర

## - ఐ.ఆర్.సి.టి.సి. ఏరియా మేనేజర్ ఎం రాజా



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూలై 15**

ఐఆర్సిటిసి సౌత్ సెంట్రల్ జోన్ ఆధ్వర్యంలో జ్యోతిర్లింగంతో దివ్య దక్షిణ యాత్ర సికింద్రాబాద్ నుండి రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేంద్రం, తిరుచి, తంజావూరు, లలా లోని దేవాలయాలకు భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు ను నడుపుతున్నట్లు విజయవాడ ఐ.ఆర్.సి.టి.సి. ఏరియా మేనేజర్ ఎం రాజా తెలిపారు. జూలై 19 న ప్రారంభమై 26 జూలై వరకు ఈ యాత్ర సాగుతుందని తెలిపారు.ఈ రైలులో స్లీపర్ క్లాస్, 3 ఏసీ, సెకండ్ ఏసి లు కలిగి ఉంటాయని తెలిపారు.స్లీపర్ క్లాస్ కు పెద్దలకు 14,100, పిల్లలకు 13,200 అలానే పాడేసిలో పెద్దలకు 22,300 పిల్లలకు 21, 200 సెకండ్ ఏసిలో పెద్దలకు 29,200 పిల్లలకు 27,900 లుగా ప్యాకేజీ ధరలు ఉంటాయని తెలిపారు. మరిన్ని వివరాలకు విజయవాడ రైల్వే స్టేషన్ లోని రైల్వే రిటర్నింగ్ రూమ్ వద్ద ఉన్న ఐఆర్సిటిసి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. బుకింగ్ కొరకు 9281495848, 9281030714 నంబర్లను సంప్రదించవచ్చని ఏరియా మేనేజర్ రాజా తెలిపారు.

# ఘనంగా శంకరరావు జన్మదిన వేడుకలు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూలై 15:**
బీసీల హక్కుల సాధన కొరకు అలుపెరగని పోరాటం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శంకరరావు నేటి తరానికి ఆదర్శప్రాయుడని ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య పేర్కొన్నారు. శంకరరావు జన్మదిన వేడుకలలో భాగంగా పట్టణంలో మార్కెట్ సమీపంలోని పురపాలక పాఠశాలలో మంగళవారం జన్మదిన కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక అవసరాల పిల్లలకు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్వీట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సత్యంరాజు, సాయి, జిల్లా కార్యదర్శి మారం రవికుమార్, పట్టణ యువజన ప్రధాన కార్యదర్శి కంకణాల రాంబాబు, నాయకులు భాస్కరరావు, రాంబాబు పి. సాయికుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా నాయకత్వంలో మార్పు.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా




**పెన్ పవర్, గుంటూరు, జులై: 15**
గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయం, ఎ.సి మీటింగ్ హాల్ నందు మహిళా ప్రజా ప్రతినిధులైన జెడ్ పి టి సి. మరియు ఎం పి పి. సభ్యులకు. మహిళా నాయకత్వంలో మార్పు స్థానిక స్వపరిపాలనలో సాధికారత అనే అంశం మీద 3 రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ క్రిస్టినా మాట్లాడుతూ మహిళా నాయకత్వంలో మార్పు ద్వారా స్థానిక పాలనలో స్వపరిపాలన సాధ్యం అని అన్నారు, మహిళా ప్రజా ప్రతినిధులు అందరూ తమ నాయకత్వ లక్షణాలను మెరుగు పరుచుకోవాలని, ఈ 3 రోజుల శిక్షణ కార్యక్రమం లో అందరూ అందరూ యాక్టివ్ గా పాల్గొనాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి పి ఓ సాయి కుమార్ పాల్గొన్నారు.

## రెండవ దక్షిణ జాతీయ టెన్నిస్ క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలలో కర్లపాలెంకు చెందిన హైవెన్డ్ హైస్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభకనబరచి



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 15:**
జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం కైవసం చేసుకోవడం అభినందనీయమని బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం అన్నారు.బాపట్లలోని ఆర్ట్స్ %ఇ% సైన్సు కళాశాల మైదానంలో ఈ నెల 12,13 తేదీలలో పలు రాష్ట్రాల క్రీడాకారులు క్రికెట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున హైవెన్డ్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని 2 వ స్థానం కైవసం చేసుకోవడం జిల్లాకు గర్వకారణం అని డి ఈ ఓ శ్రీరామ్ పురుషోత్తం అన్నారు.విజేతగా నిలిచిన క్రీడాకారులకు మెమోంటోలు ,సర్టిఫికెట్, మెడల్స్ ను విద్యార్థులకు అందజేసి అభినందించారు. వ్యాయామోపాధ్యాయులు వీరశేఖర్,ఛైర్మన్ పెదమల్లు ఉదయచంద్రరావు,మేనేజింగ్ డైరెక్టర్ సాయి మహేంద్రబాబు,డైరెక్టర్ చాందిని,అంజనేయప్రసాద్,వెంకతజ్యోతి ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయకత్వంతోనే పేదల జీవితాల్లో ఆర్థిక వృద్ధి

### పేదరిక నిర్మూలన కోసమే ముఖ్యమంత్రి పీ-4కు శ్రీకారం చుట్టారు

### గణపవరంలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి, కొమ్మాలపాటి.

### పలు అభివృద్ధి పనులు ప్రారంభించి ఏడాది పాలనను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షులు.

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 15:**
రాష్ట్రంలో పేదరికం పోవాలన్నా... అన్నివర్గాలు వృద్ధిలోకి రావాలన్నా చంద్రబాబు నాయకత్వమే కీలకమని, అందుకోసం ప్రజలు మరో 15 ఏళ్లు కూటమిప్రభుత్వాన్నే ఆదరించాలని ప్రత్తిపాటి కోరారు. పేదరిక నిర్మూలనకోసమే ముఖ్యమంత్రి పీ-4కు శ్రీకారం చుట్టారని, తొలిదశలో రాష్ట్రంలోని 15లక్షల పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి, పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణతో కలిసి నాదెండ్ల మండలం గణపవరంలో పర్యటించారు. తొలుత దాతల సహకారంతో నిర్మించిన బస్ షెల్టర్, కల్వర్ట్ లను భాష్యం రామకృష్ణతో కలిసి ప్రత్తిపాటి ప్రారంభించారు. అనంతరం కొమ్మాలపాటితో కలిసి ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్లాంట్ ను ప్రారంభించారు. అనంతరం ప్రత్తిపాటి, కొమ్మాలపాటి ఇంటింటి ప్రచారం నిర్వహించి కూటమిప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించారు.

**రూ.34లక్షల వ్యయంతో ఫిల్టర్ బెడ్ల సమస్య పరిష్కరించనున్నాం..**
ఫిల్టర్ బెడ్ల సమస్య పరిష్కరించి, గణపవరం గ్రామ తాగునీటి సమస్యను త్వరలోనే పరిష్కరించబోతున్నామని ప్రత్తిపాటి చెప్పారు. అందుకోసం రూ. 34లక్షలతో పనులు ప్రారంభించనున్నామన్నారు. త్వరలోనే గణపవరంలో అన్నాక్యాంటీన్ ఏర్పాటు చేస్తామని ప్రత్తిపాటి తెలిపారు. గ్రామాన్ని మున్సిపాలిటీ నుంచి తొలగించి, ఎప్పటిలానే పంచాయతీగా కొనసాగిస్తామని, ప్రజల కోరికమేరకే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, నెలరోజుల్లనే ప్రక్రియ పూర్తవుతుందని ప్రత్తిపాటి తెలిపారు. గతంలో టీడీపీ తరుపున నరసరావుపేట ఎంపీగా పోటీచేసిన వేణుగోపాల రెడ్డి గెలుపులో గణపవరం కీలకపాత్ర పోషించిందన్నారు.



**గతపాలకులు దోపిడీకోసమే గ్రామాల్ని మున్సిపాలిటీలో విలీనం చేశారు..**
గత పాలకులు గణపవరం.. మానుకొండవారిపాలెం... పసుమర్రు గ్రామాల్ని అన్యాయంగా మున్సిపాలిటీలో విలీనం చేశారని, కేవలం దోపిడీకోసమే ఆ నిర్ణయం తీసుకున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. ముక్కూముఖం తెలియని మాజీ అవినీతిమంత్రి గణపవరానికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. చివరకు కాలువలు, వాగుల్లో పూడిక కూడా తీయకుండా రైతుల్ని కష్టాలపాలు చేశారని ప్రత్తిపాటి చెప్పారు. కూటమిప్రభుత్వం లిఫ్ట్ ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, దానిలో భాగంగానే ఓగేరు, కుప్పగంజి, నక్కవాగుల్లో పూడికతీత పనులు జరుగుతున్నాయన్నారు. తల్లికి వందనం రానివారు సచివాలయం సిబ్బందిని సంప్రదించి, సమస్యలు పరిష్కరించుకోవాలని, అన్నదాతా సుఖీభవ సాయం పొందడానికి ఉన్న సమస్యల్ని కూడా రైతులు పరిష్కరించుకోవాలన్నారు.



**నియోజకవర్గ అభివృద్ధిలో ఎంపీ లావు, మంత్రి గొట్టిపాటి కీలకపాత్ర పోషిస్తున్నారు.**
దేశంలో రూ. 4వేలు పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ ఒక్కటేనని, బీహార్లో రూ. 400లు ఇస్తుంటే, తెలంగాణలో రూ. 2,600 మాత్రమే ఇస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. నరసరావు పేట ఎంపీ కృష్ణదేవరాయలు నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని, కేంద్రనిధుల సాధనలో చురుగ్గా వ్యవహరిస్తున్నారని, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రజల సమస్యలపై వేగంగా స్పందిస్తున్నారని, అభివృద్ధిపనులకు అవసరమైన నిధుల మంజూరులో ప్రభుత్వ యంత్రాంగంపై ఒత్తిడి తెస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ ఆర్కే రామకృష్ణ, పేర్ని వీరనారాయణ, డాక్టర్ కొమ్మినేని శ్రీనివాసరావు, ఆర్టీసీ డీఎం రాంబాబు,టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, గంగా శ్రీనివాసరావు, హిమవంతరావు, పెంట్యాల శేషయ్య, కందుల రమణ, కెల్లంపల్లి ఆచయ్య, నల్లమోతు హరిబాబు, ఇనగంటి జగదీష్, గాలి బుచ్చయ్య, హుస్సేన్, సలిశం శ్రీను, కాకుమాను సాయి, జాను, గాత్రం గాగాలిన్, కంచర్ల శ్రీనివాసరావు గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కేసన శంకర్రావు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా. చదలవాడ అరవింద్ బాబు





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 15**
నరసరావుపేట పట్టణంలోని లింగంగుంట్ల కాలనీలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల మరియు హాస్టల్ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు జన్మదిన వేడుకలు మంగళవారం నాడు బీసీ సంక్షేమ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు హాజరై, శంకర్రావుని అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కేసన శంకర్రావు బీసీల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టి, బీసీ కుల గణన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం నిర్వహించారు. ఢిల్లీ జంతర్‌మంతర్ వరకు పోరాడి కేంద్ర ప్రభుత్వం దృష్టికి బీసీల సమస్యలు తీసుకెళ్లారు. 2024 కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడంలో ఆయన పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. ఇటీవల నరసరావుపేటలో బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి శాసనసభ్యుడిగా ఎన్నిక కావడం హర్షణీయమని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రతినిధి బాదుగున్నల శ్రీను, ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే నరసరావుపేటలో బీసీ స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేసిన డాక్టర్ అరవింద్ బాబు నిజమైన బీసీ సంక్షేమానికి కట్టుబడి ఉన్న నాయకుడని ప్రశంసించారు. ఈ వేడుకలలో భాగంగా బాలికలకు నోట్‌బుక్స్, ఎగ్జామ్ పాడ్స్, పెన్నులు, స్కూల్ డ్రెస్సులు, బిస్కెట్లు పంపిణీ చేయగా, అనంతరం పాత ప్రభుత్వ హాస్పిటల్ వద్ద గర్భిణీ స్త్రీలకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంల రాష్ట్ర ప్రతినిధి బాదుగున్నల శ్రీను, పట్టణ అధ్యక్షుడు కొల్లిపర బాలాజీ, మండల అధ్యక్షులు గురు ఆంజనేయులు, గాలి సాంబశివరావు, యువజన అధ్యక్షులు సుతారం విశ్వేశ్వరరావు, నాయకులు బోస్ బాబు, బదుగున్నల రమేష్, బాదుగున్నల సాంబయ్య, చట్టు రమణ, బీసీ సెల్ టిడిపి ప్రతినిధి కొర్నెపాటి సంజీవరావు, వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేముల పాండురంగారావు, లింగంగుంట్ల బీసీ నాయకుడు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల భూమి సమస్యపై విచారణ:ఆర్డీవో మధులత



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 15**
ఎడ్లపాడు: ఆర్డీవో మధులత ఎడ్లపాడు మండలానికి సంబంధించి ఏఈఎల్సీ పాఠశాల భూమిపై గ్రామస్తులు మరియు పాఠశాల కమిటీ, ఏఈఎల్సీ ప్రతినిధులతో సమావేశం అయ్యారు. పాఠశాల స్థాపన కోసం గ్రామస్తులు భూమిని మరియు భవనాన్ని స్వార్థం లేకుండా విద్యాభివృద్ధికి అందించారని, అయితే కాలక్రమేణా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయిందని ఆమె తెలిపారు.ఈ సమావేశం ప్రధానంగా పాఠశాలకు చెందిన 5 ఎకరాల భూమిలో ప్లాట్లు వేసి విక్రయిస్తున్నారని ఏఈఎల్సీ తరపున జిల్లా కలెక్టర్‌కు అందిన ఫిర్యాదుపై విచారణకు సంబంధించింది. ఆర్డీవో మధులత మాట్లాడుతూ, ఫిర్యాదులోని వాస్తవాలను, అలాగే గ్రామస్తులు తెలియజేసిన ఇతర అంశాలను పరిశీలించామని చెప్పారు. ప్రస్తుతానికి భూమిలో ప్లాట్లు వేసినట్టు తమ దృష్టికి రాలేదని, అయితే పాఠశాల పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపారు.విచారణలో భాగంగా, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఈ సంవత్సరం సున్నాకు పడిపోయిందని, గత కొన్నేళ్లుగా విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తోందని ఆర్డీవో వెల్లడించారు. ఈ నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించి, తదుపరి చర్యలపై ఆయన నిర్ణయం తీసుకుంటారని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఈవో, తహసీల్దార్, ఎంపీడీవోతో సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు!

### ప్రతిష్టాత్మకంగా 'సూపర్ సిక్స్' అమలు
### తల్లికి వందనం,
### రూ.4 వేల పింఛన్‌తో జనం ఖుషీ
### ఇంటింటా ప్రజాప్రతినిధులు, నేతలు

**బెల్లంకొండ, జూలై 15 పెన్ పవర్**
సీఎం చంద్రబాబు సారథ్యంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుంది. వైసీపీ విధ్వంసం.. అరాచక పాలనకు స్వస్తి చెప్పాలంటూ టీడీపీ, జనసేన, బీజేపీ జట్టుకట్టి జనం మధ్యకు వెళ్లాయి. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకొని ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టింది. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాలు ద్వారా 'ఇంటింటా సంక్షేమం.. పల్లెపల్లెన ప్రగతి చేసి చూపిస్తాం' అంటూ ప్రధాన హామీలు ఇచ్చారు. ఏడాది పాలనలో వృద్ధులకు పింఛన్ రూ. 4 వేలకు పెంపు, తల్లికి వందనం, దీపం, మెగా డీఎస్సీ.. వంటి హామీలు ప్రతిష్టాత్మకంగా అమలు చేశారు. రైతులకు పెట్టుబడి సాయం చేసి అండగా నిలవాలని 'అన్నదాత సుఖీభవ' పథకం అమలుకు కసరత్తు పూర్తయింది. ఆగస్టు 15 నుంచి



ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి సన్నాహాలు చేస్తున్నారు. ఏడాదిలో సాధించిన విజయాలు, సంక్షేమం, చేపట్టిన అభివృద్ధి పనులు ఇంటింటికీ వెళ్లి వివరించడమే కాదు. ఇంటింటికీ ఇవ్వాల్సిన సంక్షేమం, ఆ పల్లెలో చేయాల్సిన అభివృద్ధిపై ప్రణాళికలు తయారు చేయడమే మహోన్నత ఆశయంతో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బెల్లంకొండ గ్రామంలో టిడిపి మైనార్టీ ఉపాధ్యక్షులు మస్తాన్ షరీఫ్ బెల్లంకొండ గ్రామ సర్పంచ్ గడ్డిపర్తి సముద్రం ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం చేపట్టారు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరించి ప్రభుత్వం నుంచి వారికి వస్తున్న సంక్షేమం గురించి వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో మరల నీ గడపకు వస్తామని ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు పథకం కూడా ప్రారంభించబోతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పురమిత్ర యాప్‌ను సద్వినియోగం చేసుకోండి

### మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు

### పురసేవలు సులభతరం చేసేందుకు పురమిత్ర యాప్



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 15:**
చిలకలూరిపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభతరం చేసేందుకు "పురమిత్ర" యాప్‌ను ప్రవేశపెట్టిందని మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు తెలిపారు. ఇంటి పన్ను, నీటి పన్ను చెల్లింపులు, మొబైల్ రీఛార్జ్ వంటి మొత్తం 150 రకాల పౌర సేవలను ఈ యాప్ ద్వారా ఒకేచోట పొందవచ్చని ఆయన అన్నారు.ఈ యాప్ ద్వారా కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రజలు సులభంగా సేవలను పొందవచ్చని, ఇది సమయాన్ని ఆదా చేయడమే కాకుండా ఖర్చును కూడా తగ్గిస్తుందని శ్రీహరి బాబు వివరించారు. ప్రజలందరూ ప్లే స్టోర్ నుండి "పురమిత్ర" యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, ఈ సేవలను ఉచితంగా పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పురమిత్ర యాప్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.